



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 333 | ది. 19-3-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 333 | Date : 19-3-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే పోలవరం ప్రాజెక్టు

- వారం రోజుల్లో డయాఫ్రాం వాల్ పూర్తి
- గత పాలకుల నిర్వాకంతో ప్రాజెక్టు 6-7 ఏళ్ల ఆలస్యం
- ప్రాజెక్టు నిర్వాసితులకు మూడోవిడతగా రూ.226 కోట్ల చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- భూసేకరణ, పునరావాస పరిహారం చెల్లింపుతో నిర్వాసితుల భావోద్వేగం, హర్షాతిరేకాలు



**అమరావతి, మార్చి 18 (వార్తాప్రభ) :** పోలవరం ప్రాజెక్టు కోసం భూమిని, ఇళ్లను త్యాగం చేసిన నిర్వాసితుల్ని గుండెల్లో పెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. వారి త్యాగ ఫలితంగానే ప్రాజెక్టు సాకారం అవుతోందని ఆయన అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశమయ్యారు. భూసేకరణ పునరావాస, పరిహార ప్యాకేజీ కింద మూడో విడతలో రూ.226.61 కోట్ల చెక్కును నిర్వాసితులకు అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని మూడో విడతగా నిర్వాసితుల ఖాతాలకు ఈ మొత్తాన్ని జమ చేస్తున్నట్టు సీఎం వివరించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని అది పూర్తి కావటంతో పాటు నదుల అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంగా వల్ల డయాఫ్రాం వాల్ దెబ్బతిందని... నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ రూ. వెయ్యి కోట్లతో కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. వారం రోజుల్లో డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి అవుతుందని, ప్రాజెక్టులో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయన్నారు. 21 నెలల్లో ప్రాజెక్టు పనులు ముమ్మరం చేశామన్నారు. వచ్చే ఏడాది ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని... రాష్ట్ర ప్రజలందరి కల సాకారం అవుతుందని సీఎం అన్నారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోలేదని... వరద నీటిలో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం నాటి సంగతులను గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టును, నిర్వాసితుల్ని దృష్టిలో ఉంచుకునే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోందని అన్నారు.

**21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం చెల్లింపు..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాజెక్టు నిర్వాసితులకు వేగంగా చెల్లింపులు చేశామని సీఎం అన్నారు. 2025 జనవరిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మొదటి విడతగా నిర్వాసితులకు రూ.800 కోట్లు ఇచ్చామన్నారు. గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ. 916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇప్పుడు మూడో విడతగా ఉగాదిని పురస్కరించుకుని నిర్వాసితులకు రూ.226.6 కోట్లను చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరిచారు. మొత్తంగా 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు రూ.1943 కోట్లను చెల్లించామని తెలిపారు. రెండు దశల్లో జరిగే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తొలిదశలో 38,068 మంది నిర్వాసితులను తరలించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయని... ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. 2022లో గుర్తించిన 17,114 మంది నిర్వాసితులకు కాలనీలను నిర్మించి తరలించేలా చర్యలు చేపడుతున్నామని... 2027 ఏప్రిల్ కల్లా కాలనీలు పూర్తి చేసి పునరావాసం కల్పించేలా సంకల్పించామని వివరించారు. ఇంకా రూ.3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ప్రతీ నిర్వాసితుడికి రూ.3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నామని... ఇంటి జాగా కోసం ఇచ్చే మొత్తాన్ని రూ.2 లక్షలకు పెంచామని తెలిపారు.

## జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారుల పనితీరు ప్రశంసనీయం

### -ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ అభినందనలు



**విజయవాడ,మార్చి 18 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లాలో జర్నలిస్టులందరికీ మీడియా అక్రిడిటేషన్స్ అందించడంలో జిల్లా పౌర సంబం ధాల శాఖ అధికారుల పనితీరు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం విజయవాడ లోని గవర్నర్‌పేట ప్రాంతంలో ఉన్న జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, ఎన్టీఆర్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు యేమినేని వెంకటరమణ ఆధ్వర్యంలో విజయవాడ నగర అధ్యక్షుడు తాళ్లూరు అనిల్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం ఈ సందర్భంగా ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, విజయవాడ నగర ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్, కోట రాజా తదితరులు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులను కలిసి దుశాలువాతో సన్మానించారు. జర్నలిస్టుల పట్ల అధికారులు చూపిన సానుకూల దృక్పథం, పారదర్శక విధానాన్ని ప్రశంసిస్తూ సంఘం నాయకులు తమ కృతజ్ఞతలు తెలిపారు. వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేయడం అనేది కేవలం పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాకుండా, మీడియా రంగానికి ప్రభుత్వ గుర్తింపు, ప్రోత్సాహం అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ ప్రక్రియను వేగవంతంగా, నిష్పక్షపాతంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పర్యవేక్షణలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు కీలక పాత్ర పోషించారని ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా డిపిఆర్‌ఓ రమణ, డివిజనల్ పి.ఆర్.ఓ.రవి,మరియు ప్రసాద్ తదితర అధికారులు జర్నలిస్టులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వర్కింగ్ జర్నలిస్ట్ కు అక్రిడిటేషన్ అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయం కమిటీ సభ్య యేమినేని వెంకట రమణ పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వర్గమని, వారి పనితీరుకు సరైన గుర్తింపు లభించడం అవసరమని ఆయన అన్నారు. అక్రిడిటేషన్ కార్డుల ద్వారా జర్నలిస్టులకు అధికారిక గుర్తింపు లభించడంతో పాటు వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కలుగుతుందని, సమాచార సేకరణలో సౌలభ్యం పెరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు జర్నలిస్టు సంఘాల సభ్యులతో పలుమార్లు చర్చలు జరిపి, అర్హత ప్రమాణాలను స్పష్టంగా నిర్ధారించి, ప్రతి అర్హుడైన జర్నలిస్టుకి అక్రిడిటేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో పారదర్శకతను పాటించడం, ఎటువంటి వివక్ష లేకుండా వ్యవహరించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో, వారి వృత్తి అభివృద్ధికి సహకరించడంలో జిల్లా పౌర సంబంధాల శాఖ ఎల్లప్పుడూ ముందుండుతుందని అధికారులు హామీ ఇచ్చారు. జర్నలిస్టులు మరియు ప్రభుత్వ యంత్రాంగం మధ్య పరస్పర అవగాహన, సహకారం పెరిగితే సమాజానికి మరింత నాణ్యమైన సమాచారాన్ని అందించగలమని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా, ఎన్టీఆర్ జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ప్రభుత్వం, అధికారులు మరియు మీడియా వర్గాల మధ్య మంచి అనుబంధం నెలకొన్నదని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. ఇది భవిష్యత్తులో కూడా మీడియా-ప్రభుత్వ సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగుగా భావించవచ్చు.



## పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాయాలి

- పరీక్షల పట్ల భయం వీడండి ... ● తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చేలా ఫలితాలు సాధించాలి
- ప్రముఖ సంఘ సేవకులు,శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, రొటేరియన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు,మార్చి 18 (వార్తాప్రభ) :** పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు బాగా వ్రాయాలని ప్రముఖ సంఘ సేవకులు,శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు, రొటేరియన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ ఆకాంక్షించారు.నిజ జీవితం లో మన హీరోస్ అయిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులు అందరూ వారి మనస్సును ప్రశాంతంగా ఉంచుకొని పరీక్షల పట్ల భయం లేకుండా ధైర్యంగా వ్రాయాలని ఆయన సూచించారు.ఈ పరీక్ష సమయంలో తేలికపాటి ఆహారాన్ని తీసుకుంటూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి అందరూ మంచి మార్కులు సాధించి ఉన్నతమైన స్థాయికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

## రైతన్నకు చేయూత కలగర సొసైటీ చైర్మన్ దొడ్డ అన్న బాబు



**విస్సన్నపేట,మార్చి 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర సొసైటీ పరిధిలోని రైతు వర వెంకటేశ్వరరావు మరణించడంతో బీమా సొమ్ములో మట్టి ఖర్చులు నిమిత్తం ఆ కుటుంబానికి 10,000 అందించి నట్లు చైర్మన్ అన్న బాబు తెలియజేశారు. రైతుకు సంబంధించిన రుణాలు రద్దు అవుతాయని బీమా కు సంబంధించిన మిగిలిన సొమ్ము పేపర్ వర్క్ అనంతరం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ భాస్కరరావు, వల్లభనేని వెంకటేశ్వరరావు వెంకన్న, రాము, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "దివ్యాంగ శక్తి"బదివ్యాంగుల ఆత్మవిశ్వాసానికి ఊతం

- సమాన అవకాశాల దిశగా కీలక అడుగు
- కంచికచర్ల వరకు దివ్యాంగులతో కలిసి ప్రయాణించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**నందిగామ,మార్చి 18 (వార్తాప్రభ) :** పట్టణంలో బుధవారం "దివ్యాంగ శక్తి" కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా జరిగింది. సమాజ ప్రగతికి సమాన అవకాశాలే పునాది అన్న సంకల్పంతో దివ్యాంగుల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి స్థానిక కొత్త బస్టాండ్ నుంచి కంచికచర్ల బస్టాండ్ వరకు దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న దివ్యాంగులతో కలిసి చేసిన ఈ ప్రయాణం వారికి మరింత ఉత్సాహం నింపింది.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ దివ్యాంగుల సామర్థ్యాలను గుర్తించి వారికి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా వారి రోజువారీ జీవితం సులభతరం కావడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగుల పట్ల సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు, వారికి మరింత గౌరవం కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాము తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి4 పథకంలో భాగంగా ఆర్వో ప్లాంట్, వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ




**హనుమాన్ జంక్షన్,మార్చి 18 (వార్తాప్రభ) :** పి4 పథకంలో భాగంగా హనుమాన్ జంక్షన్ బస్ స్టాండ్‌లో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్, అన్వి సూపర్ స్పెషాలిటీ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం బాపులపాడు గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్‌ను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమాన్ జంక్షన్ వంటి రద్దీగా ఉండే బస్ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం శుభ్రమైన తాగునీరు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా రోజూ బస్సు ప్రయాణికులు, స్థానిక ప్రజలు సురక్షితమైన తాగునీటిని సులభంగా పొందగలరని తెలిపారు. సేవా భావంతో ప్రజల కోసం ఇలాంటి సదుపాయాలు ఏర్పాటు చేయడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక వసతులు అందించడంలో ప్రభుత్వం, సేవా సంస్థలు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి-వేములకొండ వెంకటేశ్వరరావు

- కొత్తూరు గ్రామంలో రైతన్నా...!మీకోసం కరపత్రాలు పంపిణీ చేసిన టీడీపీ నేతలు




**జి.కొండూరు,మార్చి 18 (వార్తాప్రభ) :** లాభసాటి వ్యవసాయం కోసం ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జి.కొండూరు మండల అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.జి.కొండూరు గ్రామ పార్టీ(టీడీపీ) ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, వ్యవసాయ సహాయ సిబ్బందితో కలిసి జి.కొండూరు గ్రామ శివారు కొత్తూరు గ్రామంలో రైతన్నా...!మీకోసం కరపత్రాలను బుధవారం రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను అన్నదాతకు చేరువచేస్తుందని,ఏక పంటకు పరిమితం కాకుండా పంట వైవిధ్యతను అనుసరించాలని సూచించారు.రైతన్న క్షేమం, సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందన్నారు.రైతు కుటుంబాలను నేరుగా కలుసుకొని వారికి ఉన్న భూమి, పండిస్తున్న పంటలు, సాగు విధానాలు, రాబడి పెంచేందుకు సలహాలు సూచనలు ఇచ్చి అన్నదాతను ప్రగతి దిశగా ముందుకు నడిపేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ఏటా రైతు కుటుంబానికి రూ. 20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద నిధులు అందిస్తున్నట్లు వెల్లడించారు.రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ముందుగా రైతన్నలకు పీఎంబి కిసాన్ నగదు రూ.20 వేలు జమ అయ్యిందా అంటూ రైతులను అడిగి తెలుసుకు న్నారు. ఎరువులు సక్రమంగా అందుతున్నాయా అంటూ అడిగారు.రానున్న రోజుల్లో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉందని,రైతులంతా ముందస్తుగా ఖరీఫ్ సాగు చేపట్టాలని సూచించా రు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం వర్ష బావ పరిస్థితులను అధిగమించేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.రైతుల నివాసాలకు వెళ్లి స్వయంగా పలకరించి రైతన్న మీకోసం పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వర రావు,ఏఎంసీ మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు,టీడీపీ ఎన్టీఆర్ జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి పజ్జూరు రవికుమార్, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరు విజయ్, బడుగు రమేష్,పిఏసిఎస్ చైర్మన్ పజ్జూరు శ్రీనివాసరావు, రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, జి.కొండూరు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), జి.కొండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ బాదినేని సీతారామ రాజు, మాజీ సర్పంచ్ చందా చిన నాగయ్య,నక్కనబోయిన తిరుపతిరావు,పజ్జూరు శ్రీనివాసరావు (మీసేవ), దాసరి హనుమంతరావు, బెజవాడ గణపతి రావు,పజ్జూరు అంజయ్య,కందుల విశ్వ కుమార్, పల్లా బాబు, బేతపూడి ఏసు, బేతపూడి చిన నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు డి-ఎడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన రాష్ట్ర ఈగల్ సెల్ ఐజీ రవికృష్ణ




**నూజివీడు,మార్చి 18 (వార్తాప్రభ) :** మత్తు పదార్థాల వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగా ఏలూరు జిల్లా నూజివీడు మండలం, పోలసానపల్లిలోని 'నవజీవన్ బాలభవన్' మత్తు పదార్థాల విముక్తి కేంద్రాన్ని (డి-ఎడిక్షన్ సెంటర్) రాష్ట్ర ఈగల్ సెల్ ఐజీ రవికృష్ణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించడంతో పాటు, అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారులతో ముఖాముఖి మాట్లాడారు.

**పిల్లలతో ఐజీ ప్రత్యేక కౌన్సిలింగ్:** డ్రగ్స్, గంజాయి, సిగరెట్లు మరియు బాన్ ఫిక్స్ వంటి ప్రమాదకర వ్యసనాలకు బానిసలైన 16 మంది మైనర్లతో ఐజీ రవికృష్ణ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అసలు వారు ఈ అలవాట్లకు ఎలా దగ్గరయ్యారు? వారి ఆరోగ్యం, వారి కుటుంబాలపై పడిన ప్రభావం ఏమిటి? ప్రస్తుతం తీసుకుంటున్న చికిత్స వల్ల వారిలో వస్తున్న మార్పుల గురించి ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. తప్పుడు దారిలో వెళ్తున్న తమను చేరదీసి, కొత్త జీవితాన్ని ఇస్తున్న అధికారులకు బాధితులు తమ గోడును వివరించారు.

**త్వరలో 'డ్రగ్ డిటెక్షన్ కిట్లు' సిద్ధం:** ఈ సందర్భంగా ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ రవాణాను అరికట్టేందుకు అత్యున్నత సాంకేతికతను వాడుతున్నట్లు తెలిపారు. "త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ డిటెక్షన్ కిట్లను అందుబాటులోకి తీసుకురానున్నాము. ఈ కిట్ ద్వారా కేవలం కొద్ది క్షణాల్లోనే సదరు వ్యక్తి ఏ రకమైన మత్తు పదార్థం తీసుకున్నాడో సులభంగా గుర్తించవచ్చు" అని వెల్లడించారు.

**ఆపరేషన్ గరుడతో చెక్:** రాష్ట్రంలో 'ఆపరేషన్ గరుడ' ద్వారా ఎన్.ఆర్.ఎక్స్ (చీ=ఠ) డ్రగ్స్ దుర్వినియోగాన్ని అరికడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిషేధిత మందులు విక్రయించే మెడికల్ షాపులు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సాగు చేసినా, సరఫరా చేసినా లేదా సేవించినా చట్టపరంగా శిక్షలు తప్పవని హెచ్చరిస్తూ.. వ్యసనపరులు పశ్చాత్తాపంతో ముందుకు వస్తే వారిని ఇటువంటి పునరావాస కేంద్రాలకు పంపి బాగు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో ఈగల్ టీమ్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి కూరగాయలు వితరణ

- ఆకులరామదాసు,తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కూరగాయల వితరణ



**నూజివీడు,మార్చి 18 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణ పరిధిలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి లో ఆకుల రామదాసు మరియు తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ మీరు ఏదైతే కావాలా సంయుక్త ఆధ్వర్యంలో కూరగాయలను బుధవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి చైర్మన్, రిటైర్డ్ విఆర్వో పంద్రంగి సత్యనారాయణమూర్తి, బ్రహ్మచారి భాస్కరన్ స్వామీజీ లు మాట్లాడుతూ ఆకుల రామదాసు మరియు తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కూరగాయలు వితరణగా అందించడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. ఆకుల రామదాసు వారసులు భీమ శంకరరావు కుటుంబ సభ్యులు, తిరివీధి లక్ష్మీ రామారావు ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తిరివీధి కృష్ణ ల దాతృత్వంతో కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ అందించడం అభినందనీయమన్నారు. సేవాసమితిలో నిత్యం వయోవృద్ధులు, వికలాంగులు 40 మందికి నిత్యం అన్నదానం నిర్వహించటం జరుగుతుందన్నారు. సాయంత్రం వేళ మరో 40 మంది చిన్నారి విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పడంతో పాటు భోజనం అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు శక్తిసామర్థ్యాలు పెంపొందించేందుకు న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్స్ అందించటం జరుగుతుందన్నారు. తిరివీధి కృష్ణ అనేక పర్యాయాలు కూరగాయలు వితరణగా అందించినట్లు తెలిపారు. తిరివీధి కృష్ణ ఆధ్వర్యంలో అనేక సందర్భాలలో సొంత నిధులు, మరికొన్ని విధాలుగా స్నేహితులు, సన్నిహితులు, దాతల సహకారంతో కూరగాయలు, బియ్యం, న్యూట్రిషన్ ఫుడ్ వితరణగా అందించడం అభినందనీయమన్నారు. తిరివీధి కృష్ణ ఆధ్వర్యంలో అనేకమంది మిత్రులు, ఆత్మీయులు, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులచే కూరగాయలు వితరణగా అందించిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు రామకృష్ణ సేవా సమితి లో అన్నదాన వితరణ అందుకుంటున్న పేదలకు అవకాశం మేరకు వాస్తురూపమైన వితరణ అందించి దాతృత్వం చాటుకోవాలని కోరారు. ఆకుల భీమశంకర్ రావు, తిరివీధి కృష్ణ లు మాట్లాడుతూ తనవంతుగా సామాజిక బాధ్యతను గుర్తించి తల్లిదండ్రుల సమానులైన నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన పెద్దలకు నిత్య అన్నదానం, సాయంత్రం వేళ పేద కుటుంబాలలోని చిన్నారులకు ఉచితంగా ట్యూషన్ చెబుతూ, న్యూట్రిషన్ ఫుడ్, భోజనం పెట్టడం రామకృష్ణ సేవా సమితి నిర్వాహకుల సేవ అనిర్వచనీయమన్నారు. తన అవకాశం మేరకు కూరగాయలు, న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు తనతో ప్రయాణం చేస్తున్న ఎందరో మిత్రులు, శ్రేయోభిలాషులు కూరగాయలను వితరణగా అందిస్తూ దాతృత్వాన్ని చాటుతున్నట్లు వివరించారు. సమాజంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు స్పందించి రామకృష్ణ సేవా సమితి నిర్వహిస్తున్న ఈ బృహత్తర సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తిరివీధి కృష్ణ పిలుపునిచ్చారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రేమించాలన్నారు. తల్లిదండ్రుల సమానులైన పెద్దలను గౌరవించి, సేవా భావం కలిగి ఉండాలన్నారు. సమాజంలో నిరాదరణకు గురి అవుతున్న వారి పట్ల దాతృత్వాన్ని కనపరిచి, అవకాశం మేరకు చేయూతన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల భీమశంకర్ రావు, తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ తిరివీధి కృష్ణ, తిరి వీధి బాలు, తిరివీధి లక్కీ, సభ్యులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్






**అవనిగడ్డ,మార్చి 18 (వార్తాప్రభ) :** దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ తలపెట్టిన దివ్యాంగశక్తి పథకాన్ని అవనిగడ్డ బస్టాండులో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన దివ్యాంగులకు ఉచిత బస్ పాసులు అందచేశారు. దివ్యాంగుల తొలి ఉచిత ప్రయాణ బస్సును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలభై శాతం అంగవెల్యం ఉన్న వాళ్ళు పాస్ పొంది ఈ పథకం వినియోగించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 6,862మంది దివ్యాంగ పింఛన్లు, 321మంది వైద్య సంబంధిత పింఛన్లు పొందుతున్నారని తెలిపారు. నలభై శాతం వైకల్యం కలిగిన ప్రతి ఒక్కరూ ఆర్టీసీ డిపోల్లో ఉచిత బస్ పాస్ తీసుకుని దివ్యాంగ శక్తి పథకం వినియోగించుకోవాలని కోరారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్-ప్రెస్, మెట్రో ఎక్స్-ప్రెస్ బస్సుల్లో ఈ పథకం అమలు అవుతుందని తెలిపారు. నూరు శాతం అంధత్వం, బుద్ధి మాంద్యం ఉన్న వారికి తోడుగా ప్రయాణించే ఒకరికి యాభై శాతం రాయితీ లభిస్తుందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు వేగంగా అమలులోకి తెచ్చారని తెలిపారు. అనంతరం అవనిగడ్డ నుంచి చల్లపల్లి వరకూ దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసి సభలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల, ప్రజాప్రతినిధులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ముస్లిం స్మశాన వాటిక కు స్థలం కేటాయించండి....



**కంచికచర్ల, మార్చి 18 (వార్తాప్రభ) :** కంచి చర్ల మైనార్టీలకు స్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు మైనార్టీ సోదరులు కంచికచర్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ నందు వినతి పత్రాన్ని బుధవారం అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మైనార్టీ సోదరులతో మాట్లాడుతూ త్వరలో మీ సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఎఎంసి చైర్మన్ కోగంటి బాబు, మైనార్టీ నాయకులు సలీం కాజా నజీర్, హలీం జానీ, బాజీ ఖాన్, మస్తాన్ తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఏసీ బహుకరణ



**కాకినాడ,మార్చి 18 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాలలు అత్యున్నతంగా ఎందుకు ఉండకూడదు..!! అనుకున్నారేమో....!! ఆ మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని పుట్టినరోజు సందర్భంగా, ఆమె కుమారుడు పాఠశాలకు రూ.40 వేల విలువైన ఏసీని బహుకరించడం జరిగింది . కాకినాడ అర్బన్ పరిధి బ్యాంకు పేట మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీతారామలక్ష్మీ పుట్టినరోజు సందర్భంగా అమెరికాలో ఉంటున్న వారి కుమారుడు రవీంద్ర, తల్లి కోరిక మేరకు పుట్టినరోజు కానుక గా పాఠశాలకు ఏసీ బహుకరించారు. ప్రధానోపాధ్యాయిని వితరణకు తల్లిదండ్రులు, అధికారులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని విధాల వసతులు, వనరులు గుణాత్మక విద్యపరంగా ఉన్నత స్థాయిలో ఉన్నాయని తెలియజేయడానికి ఉపాధ్యాయులు సేవా భావంతో ఉత్సాహంగా ముందుకు రావడం అభినందనీయం.

## హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ లో మెడికల్ క్యాంప్



**హనుమాన్ జంక్షన్, మార్చి 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి హ్యాండిక్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ లో బుధవారం మెడికల్ క్యాంప్ ను విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రారంభించారు. ఏలూరు కు చెందిన ఆశ్రం హాస్పటల్ ,పెదవుటపల్లి సిద్దార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరం లో 250 మందికి పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ ఆశాజ్యోతి లో ఇటువంటి వారికి ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి సహాయం అందించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. దివ్యాంగ పిల్లలను చేరదీసి వారి ఆలనా పాలనా చూస్తున్న నిర్వాహకులు మరేదు వెంకటస్వామి, మాధవీ లత అభినందనీయులని అన్నారు.

## ఘనంగా నూకాలమ్మ జాతర మజ్జిగ పంపిణీ చేసిన దాడి రాజా



**కిర్లంపూడి,మార్చి 18 (వార్తాప్రభ) :** కిర్లంపూడి లో వెలసిన నూకాలమ్మ అమ్మ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ జాతరకు విచ్చేసిన భక్తులకు దాడి రాజా ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దాడి రాజా మిత్రమండలి పాల్గొని ఆ నూకాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం రాజా మిత్ర మండలి నూకాలమ్మ తల్లికి గజమాలతో అమ్మవారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో నూకాలమ్మ తల్లి భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం




**ఉయ్యూరు / పెనమలూరు,మార్చి 18 (వార్తాప్రభ) :** రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఏఎంసీ చైర్మన్ కొండ ప్రవీణ్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం, ఉయ్యూరు మండలం, ఆకునూరు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో, కూటమి ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 లక్షల మంది రైతులు ఖాతాల్లోకి 9, 000 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 333 | ది. 19-3-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 333 | Date : 19-3-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# దివ్యాంగశక్తి పథకంతో దివ్యాంగులకు ఆత్మగౌరవం

- సాయంతో పాటు ఖర్చులూ తగ్గిస్తున్నాం
- దివ్యాంగులకు ఎల్లప్పుడూ సంక్షేమాన్ని ఇచ్చేది మేమే
- దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంగళగిరి నుంచి పెనుమాక వరకూ వారితో కలిసి ప్రయాణించిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్
- తన నివాసంలో దివ్యాంగులకు సీఎం ఆత్మీయ విందు
- దివ్యాంగుల ముసుగులో లబ్దిపొందుతున్న వారిని ఏరి వేయాలని సీఎంకు వినతి



**అమరావతి,మార్చి 18 (వార్తాప్రభ) :** దివ్యాంగుల శక్తిని ప్రపంచానికి చాటేలా ఆత్మ స్థైర్యంతో పని చేసేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దివ్యాంగులు సాధికారత సాధించడానికి.. వారి గౌరవాన్ని మరింత పెంచడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని దివ్యాంగులకు అందుబాటులోకి తెస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఏపీఎస్ ఆర్టీసీలోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. మొత్తంగా 21 కేటగిరీల బస్సుల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. దివ్యాంగుల వెంట వచ్చే సహాయకులతో కలిపి మొత్తంగా 12.76 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి వచ్చింది. ఈ పథకం కోసం ఏటా రూ.207 కోట్ల రూపాయల ప్రజా ప్రభుత్వం ఖర్చు పెట్టనుంది. దివ్యాంగుల శక్తి పథకానికి సంబంధించిన ఈ నిధులను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. పథకం ప్రారంభించిన సందర్భంగా మంగళగిరి బస్టాండ్ నుంచి రాజధానిలోని పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బస్సులో ప్రయాణించారు. సుమారు 11 కిలో మీటర్ల మేర దివ్యాంగులతో ప్రయాణించిన నేతలు.. వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను.. కార్యక్రమాలను వివరించారు. ఈ పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు, లబ్దిదారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు. దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసిన అనంతరం తన నివాసంలో





దివ్యాంగ శక్తి పథకంలోని పలువురు లబ్దిదారులకు సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. విందుకు వచ్చిన వారిని ముఖ్యమంత్రి అప్యాయంగా పలకరించారు. వారితో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భోజనం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించటంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు. తమ వెంట వచ్చే సహాయకులకు ప్రయాణంలో 50 శాతం రాయితీ కల్పించటంపై హర్షం వ్యక్తం చేశారు.

**దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం నింపుతాం..** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...” దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత వేడుకగా జరుపుకోండి. అందరికీ ఉగాది శుభాకాంక్షలు. 21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. దివ్యాంగ శక్తి పథకం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోంది. నేను, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో కలిసి ప్రయాణించటం సంతృప్తిని ఇచ్చింది. దివ్యాంగులంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశాం.



దివ్యాంగులకు పింఛను కింద రూ.6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్ ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నాం. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. ఏటా పింఛన్ల కోసం రూ.33 వేలు ఖర్చు చేస్తున్నాం. ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. పనులకు, అవసరాలకు ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చు. నెలకు రూ.2 వేల దాకా ఆదా అయ్యే అవకాశం ఉంది. మొదటి నుంచి మేమే దివ్యాంగుల సంక్షేమానికి పని చేస్తున్నాం. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని ఆలోచనలు చేస్తాం. ఎంత ఖర్చు చేస్తున్నామో చూడడం లేదు... దివ్యాంగులకు గౌరవాన్ని ఏ మేరకు పెంచుతున్నామనే అంశం పైనే దృష్టి సారించాం. కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమే. దివ్యాంగులకు అండగా నిలబడాలనే ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. మహిళల కోసం తెచ్చిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దివ్యాంగ శక్తితో లక్షల మందికి మేలు జరుగుతుంది. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను అభినందిస్తున్నాను.”అని సీఎం అన్నారు.

**పేదల కోసం పని చేసే ప్రజా ప్రభుత్వమిది..** “దివ్యాంగులకు ఇంకా మేలు చేకూరుస్తాం... దానికి కొంచం సమయం పడుతుంది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత దివ్యాంగుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. రూ.500గా ఉన్న పింఛను 2014లో టీడీపీ వచ్చాక రూ.1500 చేశాం. 2018-19 మధ్య రూ.3000కు పెంచాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ పెన్షన్ను రూ.6000 చేశాం. దివ్యాంగులను ఆదుకునే అవకాశాన్ని భగవంతుడు అందించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేశాం. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలి.. పేదలను ఆదుకోవాలని ఆ ఎన్నికల్లో కలిశాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థులు గెలిచారు.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు లో జోక్యం లేదు - సీఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ ,మార్చి 18 (వార్తాప్రభ) :** మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.





మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు (సీనియర్ డివిజన్) సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లో

**I.P No: 55/ 2025**

Between :-

నూతి రామారావు............పిటీషనర్

మరియు

వల్లంశెట్టి పద్మ మరియు ఒకరు ......రెస్పాండెంట్స్

1.వల్లంశెట్టి పద్మ, భర్త మధు, ఆలియాస్, మధుసూధనరావు, హిందు, వయస్సు 44సం॥, నివాసం: డోర్ నెం:20-6-67/బి, 2వలైను రామలింగేశ్వరనగర్,విజయవాడ-3, యన్.టి.ఆర్ జిల్లా .........1వ రెస్పాండెంట్

పై నెంబరు దివాలా పిటీషన్‌ను, పిటీషనర్ పై కోర్టు లో ఫైల్ చేయగా దానిలో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.30-03-2026న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు 1వ రెస్పాండెంట్ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 30-03-2026

Vijayawada,
Date 18-03-2026.

ఇట్లు:-
యన్.చంద్రశేఖర్
న్యాయవాది,
మొగల్‌రాజపురం విజయవాడ-10
సెల్ ఫోన్ : 9246492488

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు (సీనియర్ డివిజన్) సీనియర్ సివిల్ జడ్జి కోర్టు లో

**I.P No: 57/ 2025**

Between :-

పీతల సత్యన్నారాయణ..........పిటీషనర్

మరియు

వల్లంశెట్టి పద్మ మరియు ఒకరు ......రెస్పాండెంట్స్

1.వల్లంశెట్టి పద్మ, భర్త మధు, ఆలియాస్, మధుసూధనరావు, హిందు, వయస్సు 44సం॥, నివాసం: డోర్ నెం:20-6-67/బి, 2వలైను రామలింగేశ్వరనగర్,విజయవాడ-3, యన్.టి.ఆర్ జిల్లా .........1వ రెస్పాండెంట్

పై నెంబరు దివాలా పిటీషన్‌ను, పిటీషనర్ పై కోర్టు లో ఫైల్ చేయగా దానిలో 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా 1వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.30-03-2026న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు 1వ రెస్పాండెంట్ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 30-03-2026

Vijayawada,
Date 18-03-2026.

ఇట్లు:-
యన్.చంద్రశేఖర్
న్యాయవాది,
మొగల్‌రాజపురం విజయవాడ-10
సెల్ ఫోన్ : 9246492488






## వేలం ప్రకటన

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**

E. P. No.100/ 2023 in O.S.No. 517/2021

Between :

కాగిత శ్రీనివాసరావు ------D. Hr

మరియు

వెలిగట్ల శ్రీనివాసరావు @ శ్రీను ------J. Dr

పై నెంబరు E. P.లోశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు వారెంటు బాకీ వసూలు నిమిత్తము J.Dr యొక్క సంపూర్ణ స్వాదీన హక్కు భుక్తములలో గల యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది. 02.04.2026న ఉదయం గం. 10.30 ని.ల నుండి పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కావున సదరు వేలం పాటలో పాల్గొనేవారు వేలం షరతులకు లోబడి పాట పాడుకొనవచ్చును అని ఇందుమూలంగా తెలియ జేయటమైనది.

**షెడ్యూలు :** కృష్ణాజిల్లా, పెడన సబ్ రిజిస్ట్రారు వారియిలాకా, పెడన మండలం, పెడన మున్సిపల్ ఏరియాలో చేరియున్న R. S.No. 619/1,619/2,620/1,620/2 వెరశి య.1.00సెంట్లు అందుగల (డోర్ నెం 2/105రుకు దగ్గర) చ. గ. 84ల స్థిరాస్తి నివేశ్న స్థలంనకు గల హద్దులు :తూర్పు : కొక్కు వెంకట శివ నాగరాజుగారి స్థలం-36 అడుగులు , దక్షిణం : జాయింటు మార్గం -21 అడుగులు , పడమర : జూపూడి సురేష్ గారి స్థలం- 36 అడుగులు , ఉత్తరం : మోదుగుమూడి శాస్తులు గారి స్థలం- 21అడుగులు.

D.Hr విలువ : Rs. 4,50,000/-
అమీనా విలువ : Rs. 15,00,000/-
మార్కెట్ విలువ : Rs. 9,26,000/-

**NOTE :** E.C. దాఖలా 1వ ఎంట్రీ ప్రకారం ది. 24.03.2018, 28.3.2018వ తేదీలలో Rs.4,04,000/-లు విలువ గల ఆస్తిన్నీ వెలిగట్ల శ్రీనివాసరావు పేర పడమట నాగ లక్ష్మీ మరియు వీరి కుమారుడు పడమట అనిల్ కుమార్ కలిసి క్రయ దస్తావేజు వ్రాసి ఇచ్చి యున్నారు. కావున లోబడ నవసరం లేదు. దర్మిలా E. C. దాఖలా అన్యా క్రాంతములు ఏమియునూ లేవు.

**(శ్రీ కోర్టు వారి యుత్తర్వుల ప్రకారం)**
**వేలం తేదీ : 02.04.2026.**

**కురసాల శ్రీనివాసరావు**
D. Hr **తరపున న్యాయవాది, మచిలీపట్నం.**

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిగామ వారి కోర్టులో**

E.P. No. 73/2025 IN O.S. No. 254/2023

Between:

అనుమోలు పద్మావతి -----డిక్రీ హోల్డర్

VS

కొనకళ్ళ రత్తయ్య -----జడ్జిమెంట్ డెటార్

**జడ్జిమెంట్ డెటార్ :**
కొనకళ్ళ రత్తయ్య, S/o వీరయ్య, వయస్సు 57 సం॥లు, వ్యాపారం,
ప్లాట్ నెం. 101, శ్రీ లక్ష్మి గణేష్ టవర్స్,
సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు వెనుక,
నందిగామ పోస్ట్ మరియు మండలం,
ఎన్. టి. ఆర్. జిల్లా AP

పై నెంబరు E.P. నందు డిక్రీ హోల్డర్, జడ్జిమెంట్ డెటార్ పై, పై కోర్టు లో డిక్రీ బాకీ, ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు జడ్జిమెంట్ డెటార్ పై E.P. దాఖలు చేయగా జడ్జిమెంట్ డెటార్ కోర్టు వారి నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేయుచుండగా, కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పై నెంబర్ E. P. లో జడ్జిమెంట్ డెటార్ హాజరు నిమిత్తం ది.02.04.2026 వ తేదీన వాయిదా అయ్యియున్నది. కావున జడ్జిమెంట్ డెటార్ పై తేదీన ఉదయం 10.30 ని॥ లకు వ్యక్తిగతముగా గానీ, న్యాయవాది ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలరనియు, లేనియెడల జడ్జిమెంట్ డెటార్ పరోక్షమున E.P. విచారించబడుననియు, ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

**వాయిదా తేదీ ది.02-04-2026 ఉదయం 10.30 ని॥లకు**

**కాట్రు సత్యనారాయణ,**
**అడ్వకేట్, నందిగామ,** Cell: 9866260187.

నందిగామ
ది.18-03-2026




# ఎడిటోరియల్

## యుద్ధంపై ఆ మూడు దేశాల క్లారిటీ ఇదే..

**పాపం మధ్యలో నలిగిపోయిన ఆ రెండు దేశాల పరిస్థితేంటి?**

పశ్చిమాసియాలో సాగుతున్న ఈ భీకర యుద్ధం క్షిపణుల గర్జనలు, బాంబుల మోత వెనుక.. ఒక్కో దేశానికి ఒక్కో రకమైన స్వార్థం, వ్యూహం, భయం దాగి ఉన్నాయి. ఇటు ఇరాన్ తన ఉనికి కోసం పోరాడుతుంటే, ఇజ్రాయెల్ తన భద్రత కోసం శత్రువును నామరూపాలు లేకుండా చేయాలని చూస్తోంది.. మధ్యలో అమెరికా తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి పావులు కదుపుతోంది. ఈ 'త్రిముఖ' పోరాటంలో ఎవరు ఏం ఆశిస్తున్నారు? ఈ యుద్ధం ఎటువైపు వెళుతోంది? అనే ఆసక్తికరమైన విశ్లేషణ ఇక్కడ ఉంది. ాూశ్రీంశీ =ఝుం - విమాన ప్రయాణం ఇక సులువు.. 60 శాతం సీట్లు ఉచితం!.. కేంద్రం మాస్టర్ ప్లాన్ ఏంటి? ట్రంప్ ద్వంద్వ వ్యూహం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు ఈ యుద్ధంలో కొంత అస్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకవైపు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కట్టడి చేయడమే తన ధ్యేయమని చెబుతూనే, మరోవైపు ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యవస్థనే కూల్చివేయాలనే సంకేతాలు ఇస్తున్నారు. ఫిబ్రవరిలో ఒమన్ మధ్యవర్తిత్వంతో జరిగిన పరోక్ష చర్చల్లో ఇరాన్ కొంత మెత్తబడినట్లు కనిపించినా, తన బాలిస్టిక్ మిసైల్ ప్రోగ్రామ్, హెజ్బుల్లా వంటి గ్రూపులకు ఇచ్చే మద్దతును మాత్రం వదులుకోవడానికి సిద్ధంగా లేదు. ఇరాన్‌లో ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడాలన్నది అమెరికా కల అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. చమురు ధరలు పెరగడం, హార్ముజ్ జలసంధి మూతపడటం ట్రంప్‌పై యుద్ధాన్ని ఆపాలని ఒత్తిడి పెంచుతున్నాయి. ాూశ్రీంశీ ఇరాన్ ఈ యుద్ధం త్వరగా ముగియాలని కోరుకుంటున్నప్పటికీ, అమెరికా డిమాండ్లకు తలొగ్గడానికి సిద్ధంగా లేదు. ట్రంప్ కంటే తాము ఎక్కువ కాలం యుద్ధంలో నిలబడగలమనే 'వ్యూహాత్మక సహనం' తమకుందని టెహ్రాన్ నమ్ముతోంది. ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం వాటా ఉన్న హార్ముజ్ జలసంధిపై పట్టు ఉండడం ఇరాన్‌కు అతిపెద్ద బలం. అమెరికాకు మిత్రదేశాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడం కూడా ఇరాన్‌కు కలిసివచ్చే అంశం. ఒకవేళ ఈ యుద్ధంలో తన ఉనికిని కాపాడుకోగలిగితే, అది తమ విజయంగా ప్రపంచానికి చాటుకోవాలని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ భావిస్తున్నారు.! ఈ యుద్ధంలో నేరుగా పాల్గొంటున్న దేశాల్లో ఇజ్రాయెల్ మాత్రమే యుద్ధాన్ని త్వరగా ముగించాలనే ఆత్రుతలో లేదు. ఇరాన్ వద్ద ఉన్న బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ కేంద్రాలు, అణు స్థావరాలను ధ్వంసం చేయడమే నెతన్యాహు లక్ష్యం. ఇరాన్ అభివృద్ధి చేసిన షాహెద్ డ్రోన్లు, 60 శాతం స్వచ్ఛతతో కూడిన యురేనియం తమ దేశ భద్రతకు మౌలిక ముప్పులని ఇజ్రాయెల్ భావిస్తోంది. యుద్ధం ముగిసినా, మళ్లీ పునర్నిర్మించుకోవాలంటే ఇరాన్ వణికిపోయేలా భారీ మూల్యం చెల్లించేలా చేయాలని, అవసరమైతే కొద్ది నెలల తర్వాత మళ్లీ దాడులు చేసే సామర్థ్యం తమకుందని నిరూపించాలని ఇజ్రాయెల్ చూస్తోంది. ఇప్పటి వరకు ఇరాన్‌తో ఒక రకమైన తటస్థ సంబంధాలు కొనసాగించిన సౌదీ అరేబియా, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లు, క్షిపణులు తమ భూభాగాలపై పడడం ఈ దేశాలను కలవరపెడుతోంది. ఈ వారం ప్రారంభంలో సౌదీ అరేబియా ఏకంగా 60కి పైగా క్షిపణులను అడ్డుకోవడం గమనార్హం. 'ఇరాన్ రెడ్ లైన్ క్రాస్ చేసింది' అని ఒక గల్ఫ్ అధికారి వ్యాఖ్యానించడం చూస్తుంటే, యుద్ధం తర్వాత కూడా టెహ్రాన్‌తో సాధారణ సంబంధాలు ఉండడం కష్టమని అర్థమవుతోంది. ఇరాన్ చర్యల వల్ల అరబ్ దేశాలు ఇప్పుడు ఇజ్రాయెల్ వైపు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే, ఈ యుద్ధం కేవలం భూభాగాల కోసం జరుగుతున్నది కాదు.. ఇది ఆధిపత్యం ఉనికి కోసం జరుగుతున్న పోరాటం. అమెరికా ఒక గౌరవప్రదమైన ముగింపు కోసం చూస్తుంటే, ఇరాన్ నిలదొక్కుకోవాలని ప్రయత్నిస్తోంది, ఇజ్రాయెల్ మాత్రం శత్రువును నిర్వీర్యం చేయాలని కంకణం కట్టుకుంది. ఎవరి లక్ష్యాలు వారు సాధించుకోవాలని చూస్తున్న ఈ క్రమంలో, సామాన్య ప్రజల ప్రాణాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాత్రం బలిపీఠంపై ఉన్నాయి. హార్ముజ్ జలసంధిలో నిలిచిపోయిన నౌకల వలె, పశ్చిమాసియా భవిష్యత్తు కూడా ఇప్పుడు అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతోంది.

## జోరువానైనా ట్రాఫిక్ నియంత్రణ మాకు ముఖ్యం

***అకాల వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విజయవాడ నగరంలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు.***



**విజయవాడ పశ్చిమ మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డిసిపి శ్రీమతి షరీనా బేగం పర్యవేక్షణలో నగరంలోని ప్రధాన రహదారులు మరియు ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాం తాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయబడింది. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిలిచినప్పటికీ, ట్రాఫిక్ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వాహనాల రాకపోకలను నియంత్రించి ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, వర్షాల సమయంలో జాగ్రత్తగా ప్రయాణించాలని విజ్ఞప్తి చేశారు.

### డా.కొల్లూరికి కరియప్ప జాతీయ సేవా పురస్కారం



**పెడన మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పెడన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం లభించింది. ఇండియన్ ఆర్మీ చీఫ్ కమాండర్ కే ఎం కరియప్ప జాతీయ సేవా పురస్కారానికి డా. కొల్లూరి ఎంపికయ్యారు. విశాఖపట్నం కి చెందిన ప్రతిభ క్రీడ అండ్ సాంస్కృతిక ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి అడవి రాజు సెలెక్టెడ్ కమిటీ వారు ఇండియన్ ఆర్మీ చీఫ్ కమాండర్ కే ఎం కరియప్ప జాతీయ అవార్డును కరోనా కష్టకాలంలో నిస్వార్థ సేవలు అందించిన డా. కొల్లూరి కి ఈ నెల 27న విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో 2026 ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నిర్వహించు అవార్డుల ప్రధాన మహోత్సవ కార్యక్రమంలో కే ఎం కరియప్ప జాతీయ అవార్డును నిర్వాహకులు అందజేయనున్నారు.

# యువతతో జాతీయ సమైక్యతకు కొత్త దిశ

**అంతర రాష్ట్ర యువజన సమ్మేళనం విజయవంతంగా ముగింపు**





**గుంటూరు, మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ భవన్‌లో నిర్వహించిన అంతర రాష్ట్ర యువజన మార్పిడి సమ్మేళనం (ద్వితీయ దశ) మంగళవారం ఘనంగా ముగిసింది. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, మై భారత్ గుంటూరు జిల్లా నిర్వహించిన ఈ ఐదు రోజుల సమ్మేళనం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమం ముగింపు సభలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర రావు మాట్లాడుతూ, దేశ ఐక్యత మరియు సమగ్రతను బలోపేతం చేయడంలో యువత కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల యువత పరస్పరం కలుసుకుని సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను పంచుకోవడం ద్వారా దేశంలో ఐక్యత భావన మరింత బలపడుతుందని అన్నారు. త్రిపుర రాష్ట్రం నుండి వచ్చిన 37 మంది యువతి-యువకులు ఈ సమ్మేళనంలో చురుకుగా పాల్గొని, ఐదు రోజుల పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చా వేదికలు, క్షేత్రస్థాయి సందర్శనలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్నారు. తమ అనుభవాలను పంచుకుంటూ ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని వారు తెలిపారు. మై భారత్ గుంటూరు జిల్లా ఉపసంచాలకులు కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ, ఈ సమ్మేళనం ద్వారా రాష్ట్రాల మధ్య సాంస్కృతిక అవగాహన, స్నేహభావం పెరిగిందని, యువతలో జాతీయ చైతన్యం పెంపొందించడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి తదితరులు పాల్గొన్నారు. త్రిపుర నుంచి హాజరైన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.

# వెల్లంపల్లి శ్రీనివాస్ రావు ఊసరవెల్లి లాంటివాడు

**జనసేన మాజీ కార్పొరేటర్ మహదేవ అప్పాజీ రావు**



**విజయవాడ పశ్చిమ మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కూటమి పార్టీల కార్పొరేటర్లు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పై కూటమి పార్టీ కార్పొరేటర్లు మహదేవ అప్పాజీ రావు, మారుపిళ్ళ రాజేష్, బుల్లా విజయ్ కుమార్, ఉమ్మడి చంటి, మైలవరపు మాధురి లావణ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాస్ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తాడువెల్లంపల్లి శ్రీనివాస్ మారని పార్టీ లేదనీ ఎద్దేవా చేశారు. వెల్లంపల్లి శ్రీనివాస్ కి ఎమ్మెల్యే సీటు ఇప్పించి, గెలిపించిన వ్యక్తి వంగవీటి రాధా అని గుర్తు చేశారు. ఒక్కసారైనా వంగవీటి రాధా గురించి ఎక్కడైనా తన రాజకీయ ప్రస్థానంలో చెప్పారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం విజయవాడలో దివంగత వంగవీటి మోహనరంగా విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకున్న వ్యక్తి వెల్లంపల్లి అని ఆరోపించారు. గతంలో తాను వెల్లంపల్లి శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేశానని పేర్కొన్నారు. ప్రలోభాలకు లొంగి పార్టీలు మారమని చెప్పి వెల్లంపల్లి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. తన రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం నాలుగు పార్టీలు మారిన ఎల్లంపల్లి తమపై మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వెల్లంపల్లి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు. మాజీ మంత్రి నుంచి మాజీ ఎమ్మెల్యే అయ్యాడు తరువాత ఎం చేయాలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకి తెలుసన్నారు. దేవాదాయ మంత్రి గా ఉన్నప్పుడు కార్పొరేటర్లకి సైతం తిరుపతి దేవస్థానానికి సంబంధించి లెటర్స్ ఇవ్వడానికి కూడ ఎన్నో ఇబ్బందులు పెట్టి అవమానించాడని తెలిపారు. వెల్లంపల్లి నిజస్వరూపం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారని స్పష్టం చేశారు. సుజనా చౌదరి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆంధ్రప్రదేశ్లోనే బెస్ట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టారనీ గుర్తు చేశారు. కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాలు పదవి కాలం ముగిసింది. ఈ ఐదు సంవత్సరాలు కార్పొరేటర్స్ గా సక్రమంగా బాధ్యతలు నిర్వహించమన్నారు. తమను గెలిపించిన ప్రజలకి కచ్చితంగా కార్పొరేటర్ పదవి ఉన్నా లేకపోయినా అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని వెల్లడించారు. డివిజన్ అభివృద్ధికి సహకరించిన ప్రజలకి విజయవాడ నగరపాలకు సంస్థ అధికారులకి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి ఆదిలక్ష్మీ, గుడివాడ నరేంద్ర, మైలవరపు రత్న కుమారి పాల్గొన్నారు.

# పెట్టుబడి అంశాలపై అవగాహన పెంచుకోవాలి



**విజయవాడ పశ్చిమ మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మేనేజమెంట్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పెట్టుబడి అంశాలపై అవగాహన పెంచుకోవాలని మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజర్ సౌరభ్‌ఖాన్నా అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మేనేజమెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ' ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కమోడిటీ డెరివేటివ్స్' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన సౌరభ్‌ఖాన్నా మాట్లాడుతూ పెట్టుబడి రంగంలో అనేక మార్పులు, నూతన సాంకేతిక అంశాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రధానంగా ఆప్షన్స్ ట్రేడింగ్ విధానం, రిస్క్ మేనేజమెంట్ వ్యూహాలు, హెడ్డింగ్ పద్ధతులు అంశాలపై వివరించారు. పెట్టుబడిదారులకు లభించే అవకాశాలపై విద్యార్థులను అవగాహన పరిచారు. అలాగే గ్లోబల్ మార్కెట్లు ప్రభావం, డిజిటల్




ట్రేడింగ్ ఫ్లాట్‌ఫామ్స్ ప్రాధాన్యం అంశాలపై వివరించారు. అలాగే యువతకు ఉన్న ఉపాధి అంశాలు, అందుకు విద్యార్థులు తెలుసుకోవాల్సిన విషయాలను వివరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్ అధ్యక్షత వహించారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, కోశాధికారి కాజా. రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ అలెర్ట్ : కేవలం అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావద్దు

**లోతట్టు మరియు కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ సురక్షితమైన ప్రదేశాలకు తరలి రావాలి**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ విపత్తు నిర్వహణ శాఖ, ఎన్టీఆర్ జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో లోతట్టు మరియు కొండ వాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలందరూ సురక్షితమైన ప్రదేశాలకు తరలి రావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న మూడు నుంచి నాలుగు గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు మరియు కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని అన్నారు. సురక్షితమైన ప్రదేశాలకు చేరుకున్నాక అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటికి రావద్దని కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల పునరావస కేంద్రాలన్నిటిని పూర్తి అందుబాటులో ఉంచారని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విజయవాడ నగరపాలక సంస్థ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముద్రగడ గిరి



**రౌతులపూడి మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రౌతులపూడి మండల కేంద్రంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. గిరిబాబు మసీదు పెద్దల ఆశీస్సులు తీసుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం గిరిబాబు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని అన్నారు, మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలని మసీదు పెద్దలను కోరుతూ వారి అనుభవాలను పంచుకున్నారు. మనందరి మధ్య ఈ ఐక్యత ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, చింతకాయల సత్యనారాయణ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి జమీలు, శరణం శ్రీను, గొల్లు దివాణం, ఏ. సాంబమూర్తి, ఎస్.రాజా, విందు చేసి మసీదు పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీ లకు ట్రై సైకిల్స్ అందజేత



**మైలవరం : మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామపంచాయతీ లకు చెత్త తరలించే 7 రిక్షాలు (ట్రై సైకిల్స్ ), 49 డస్ట్ బిన్స్ అందజేసినట్లు ఎంపీడీవో పి.అనురాధ బుధవారం తెలిపారు. పుల్లూరు గ్రామ పంచాయతీకి ఒకటి, కనిమెర్ల తండా కి ఒకటి, వెదురుబీడెం ఒకటి ,కీర్తిరాయునిగూడెం ఒకటి, మొర్సుమిల్లి కి ఒకటి , సీతారాంపురం తండా కి ఒకటి ,తోలుకోడు గ్రామ పంచాయతీ కి ఒకటి చొప్పున ట్రై సైకిళ్లతోపాటు డస్ట్ బిన్స్ పంపిణీ చేసినట్లు అనురాధ తెలియజేశారు.

## మాన్సూన్ రెస్పాన్స్ టీం తో వర్షాల వల్ల కలిగే సమస్యలను పరిష్కరిస్తున్నాం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాన్సూన్ రెస్పాన్స్ టీం తో వర్షాల వల్ల కలిగే సమస్యలను పరిష్కరిస్తున్నాం అని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, నిర్మలా కాన్వెంట్ రోడ్, జమ్మిచెట్టు సెంటర్, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు .ఈ టెలి కాన్ఫరెన్స్ లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మాన్సూన్ రెస్పాన్స్ టీం, మళ్లీ తమ తమ విధుల్లో వెంటనే హాజరు కావాలని, వర్షాలు కురిసినప్పుడు ఎక్కడైతే రోడ్లపై నీటి నిల్వలు ఉంటాయో అక్కడ రోడ్డు పైన నిల్వ ఉండకుండా చర్యలు తీసుకునేటట్టు వాహనాలు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు. నగరంలోని పునరావస కేంద్రాలను అన్ని వసతులతో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని అన్నారు. ముఖ్యంగా జమ్మి చెట్టు సెంటర్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, డి.వి మేనర్ రోడ్ లో ప్రత్యేక దృష్టి వహించాలని, వర్షం కురిసినప్పుడు తరచుగా అక్కడ నీటి నిలువలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి, డిసిల్టింగ్ ముందుగానే చేయించుకున్నప్పటికీ ఈ మధ్యకాలంలో ఏమన్నా వ్యర్థాలు పేరుకుపోయాయేమో ఒకసారి గమనించి, వెంటనే వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. జోనల్ కమిషనర్లు అధికారులు తమ తమ పరిధిలో గల పాయింట్స్ ని దృష్టిలో పెట్టుకొని, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎటువంటి సమస్యలు ఎత్తనివ్వకుండా చూసుకోవాలని కమిషనర్ అన్నారు. నగర పరిధిలో ఎక్కడెక్కడ వర్షం నిల్వలు ఉండే అవకాశాలు ఉన్నాయో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఎప్పటికప్పుడు వాకి టాకీ లోబటి స్థితిగతులను కనుక్కుంటూ ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా నిరంతర పర్యవేక్షణతో కమిషనర్ పరిశీలించారు. ఈ పర్యటనలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సామ్రాజ్యం సిబ్బంది పాల్గొన్నారు.

## వసంత నవరాత్రులు నిర్వహించుకోవాలి

**అందరికీ ఉగాది శుభాకాంక్షలు**

**బాపట్ల జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ**



**చెరుకుపల్లి మండలం మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేవాలయాలలో ఉగాది 19వ తేదీ నుండి శ్రీరామనవమి 27వ తేదీ వరకు వసంత నవరాత్రులు పంచాంగ శ్రవణ కార్యక్రమాల తో ప్రారంభించి" శ్రీరామ జయరామ జయజయరామ" భజన సంకీర్తనలు, సత్సంగాలు, సాంస్కృతి కార్యక్రమాలు శోభాయాత్రలు వసంత నవరాత్రులుగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ బొలగాని విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,ఖండ్ కన్వీనర్ క్రాప రవికుమార్, ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, పడమట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### 46 వ డివిజన్, లంబాడి పేటలో జీసస్ ఫైర్ పవర్ మినిస్ట్రీస్ చర్చి శంకుస్థాపన



**విజయవాడ పశ్చిమ మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46 వ,డివిజనులో బుధవారం చర్చి కి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, గుర్రం వెంకటేశ్వ రరావు (కొండ) టిడిపి రాష్ట్ర బీసీ నాయకులు.వారి చేతుల మీదగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ బుదుగు తిమోతి, 47వ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, 46 వ డివిజన్ అధ్యక్షులు పోతినేడి లోకేష్, ప్రధాన కార్యదర్శి ధనాల శ్రీనివాస్,పీతల హరిబాబు, షేక్ సాదిక్, గుర్రం బుడ్డి, షేక్ బాజీ, ఉప్పుడి రాము, చర్చి సంఘస్తులు, పెద్దలు, నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## నవాబుపేట పాఠశాల లో ముందస్తు ఉగాది వేడుకలు.



**.పెనుగంచిప్రోలు, మార్చి 18( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని, నవాబుపేట గ్రామం లో వున్న మండల పరిషత్ పాఠశాల లో బుధవారం ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు, పాఠశాల ప్రధానోపాధ్యాలు ప్రకాష్ ఆధ్వర్యంలో పాఠశాలను మామిడి తోరణాలు తో అలంకరించి సాంప్రదాయబద్ధంగా ఉగాది పచ్చిడి తయారు చేశారు, విద్యార్థు లకు పండుగ విశిష్ట తను, పడ్రుచుల అంతరార్థాన్ని వివరించి పచ్చడి పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో పాఠశాల ప్రాంగణం పండుగ శోభతో కళ కళ లాడింది...

# ఆకట్టుకుంటున్న బింగో సర్కస్.!

- పిల్లాపాపలతో కలిసి తిలకిస్తున్న తల్లిదండ్రులు.
- దాదాపు నెలరోజుల పాటు సర్కస్ ప్రదర్శనలు.
- రష్యన్ కళాకారులతో ఆకట్టుకుంటున్న సర్కస్.






**మచిలీపట్నం మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం నగరంలో డీమార్ట్ రోడ్డులో గత నాలుగు రోజులుగా "బింగో సర్కస్" బహుళ ప్రజాదరణ పొందుతోంది. మండువేసవిలో ఆహ్లాదం కోసం ఏర్పాటుచేసిన బింగో సర్కస్ ప్రతిరోజు మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి, 3 ప్రదర్శనలతో అలరిస్తోంది. స్థానికంగా మొట్టమొదటిసారిగా ఈ రష్యన్ సర్కస్ ఏర్పాటు చేయడం పట్ల నగర ప్రజలు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. తమ పిల్లా, పాపలతో కలిసి ప్రదర్శనలను తిలకించడానికి విరివిగా విచ్చేయడం విశేషం.

**రష్యన్ కళాకారులతో అలరిస్తున్న ప్రదర్శనలు:** మొట్టమొదటిసారిగా రష్యన్ కళాకారులతో బింగో సర్కస్ ప్రదర్శనలు నగర ప్రజలను విశేషంగా అలరిస్తున్నాయి. ఏమాత్రం పబ్లిసిటీ లేకపోయినా, కేవలం మౌత్ పబ్లిసిటీ తోనే సర్కస్ తిలకించడానికి తండోపతండాలుగా జనం విచ్చేయడం విశేషం. మహిళలతో కలిపి 82 మంది కళాకారులు సర్కస్ విద్యలో తమ ప్రతిభాపాటవాలు కనబరుస్తూ అబ్బురపరుస్తున్నారు.

**వివిధ రకాల విన్యాసాలతో అద్భుతం అలరిస్తున్న సర్కస్:** కళాకారుల ప్రదర్శనలతో, వారి అద్భుత విన్యాసాలతో, అద్భుతంగా సర్కస్ అలరిస్తోంది. పెద్ద గ్లోబ్ లో యువత మోటార్ సైకిల్ ప్రదర్శన, సైకిళ్లపై రష్యన్ మహిళల విచిత్ర విన్యాస ప్రదర్శన, ఉయ్యాల ప్రదర్శన, గాలిలో తేలియాడుతూ విచిత్ర విన్యాసాలతో వీక్షకులను అలరిస్తున్న మహిళల విన్యాసాలు చూడటానికి రెండు కళ్ళు సరిపోవడం లేదు అనడంలో అతిశయోక్తి లేదు. ప్రాణాలకు తెగించి వారు చేసే విన్యాసాలు చూపరులను అబ్బురపరుస్తున్నాయి. సర్కస్ ప్రాంగణం చప్పట్లతో మార్మోగుతోంది. చిన్నపిల్లల ఈలలు, పెద్దల కేరింతలతో అందరూ ఒక్కసారి ఆనాటి బాల్యానికి వెళ్ళిపోతున్నారు. ఈ జగమంత పోనీ, యవ్వనమంతా పోనీ,ఈ జీవితం అంతా పోనీ, ఆనాటి బాల్యాన్ని ఒక్కసారి రానీ, అని సరదాగా పిల్లలు పెద్దలు సర్కస్ ప్రాంగణంలో కేరింతలు కొడుతున్నారు. దాదాపు మూడు గంటల సేపు సాగే సర్కస్ ప్రదర్శనలో ప్రజలు వారి సమకాలిన సమస్యలను మర్చిపోయి ఆహ్లాదంగా గడపడం విశేషం. మనిషికి కావలసింది ఆహ్లాదం, ఆనందమే కదా! సర్కస్ కళాకారులను ప్రత్యక్షంగా చూసి వారి విన్యాసాలను వీక్షించి అబ్బురపడుతూ ఆనందించడం నిజంగా వరం. అలా ఆనందిస్తూ నగర ప్రజలు సర్కస్ విన్యాసాలు తిలకించడం గమనార్హం.

**అందరూ సర్కస్ ని ఆదరించాలి:** కళలు మన జీవితంలో ఒక భాగం. కళాకారులని గౌరవించడం మన కనీస సంస్కారం. ప్రాణాలకు తెగించి, ఎంతో కష్టపడి విన్యాసాలను ప్రదర్శిస్తున్న సర్కస్ కళాకారుల జీవనస్థితిగతులు నేటికీ అగమ్య గోచరం గానే ఉన్నాయి. ఈ సర్కస్ పై 500 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. రోజుకి సర్కస్ నిర్వహణకు కళాకారుల జీతభత్యాలకు దాదాపు 50 వేల రూపాయలు ఖర్చవుతుందని, సర్కస్ కంపెనీ బాధ్యులు షేక్ వజీర్ మీడియా ప్రతినిధులకు తెలిపారు. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన షేక్ వజీర్ ఈ సర్కస్ కంపెనీని దాదాపు 34 సంవత్సరాల నుండి స్వయంగా నిర్వహిస్తున్నారు. కష్టనష్టాలను భరిస్తూ సర్కస్ కంపెనీ మీద ఉన్న ప్రేమతో రాష్ట్రమంతటా ప్రదర్శన ఇస్తున్నారు. షేక్ వజీర్ కేవలం సర్కస్ నిర్వాహకుడు మాత్రమే కాక, జనసేన క్రియాశీలక సభ్యునిగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ అంటే వజీర్ కి ప్రాణం. అది ఎంతటి ప్రాణమంటే, వజీర్ గుండెలపై పవన్ కళ్యాణ్ ట్యాటూ వేసుకోవడమంత..! ఇది అతడికి పార్టీ మీద, పవన్ కళ్యాణ్ మీద ఉన్న అభిమానాన్ని చాటి చెపుతుంది. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి కళాకారులను, ఇలాంటి ప్రదర్శనలను గుర్తించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రభుత్వం సర్కస్ కి కేటాయించే స్థలాలని ఉచితంగా ఇవ్వాలని, విద్యుత్తు, పలువాటికి ప్రభుత్వం రాయితీలు ఇవ్వాలని వజీర్ కోరుతున్నాడు. అలాగే సర్కస్ కంపెనీలో పని చేస్తున్న కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తే భవిష్యత్తులో వారి జీవనానికి భద్రత ఏర్పడుతుందని వజీర్ పేర్కొన్నారు.ప్రస్తుతం భారతదేశంలో 11 సర్కస్ కంపెనీలు మాత్రమే నిర్వహించబడుతున్నాయని వజీర్ తెలిపారు. ఒక్కొక్కసారి సర్కస్ ప్రదర్శనలో నష్టాలు కూడా చవి చూడవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు సర్కస్ ప్రదర్శన అంటే వేలాదిగా జనం తరలి వచ్చి ఆదరించేవారు. ఇప్పుడు అంతరించిపోతున్న ఈ సర్కస్ కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. గతం నుండి ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు మాత్రమే ప్రస్తుతం ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతోంది. నూతన కళాకారులు ఈ సర్కస్ విద్య నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదు.అలా రావాలంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తూ వారి జీవనానికి భద్రత భరోసా కల్పిస్తే సర్కస్ లు అంతరించిపోకుండా మున్ముందు మూడు పువ్వులు,ఆరు కాయలుగా విరాజిల్లుతాయి అనడంలో ఏమాత్రం సందేహం లేదు. సర్కస్ కళ అంతరించిపోకుండా ఆ కలను ఆదరించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.!

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత తగ్గితే సహించేది లేదు-జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం, మార్చి 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్కూలు పిల్లలకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత తగ్గితే సహించేది లేదని హెచ్చరించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య . బుధవారం నాడు ఇబ్రహీంపట్నం ఖాజీమాన్యంలోని జడ్పీ హైస్కూల్ లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.వంట చేస్తున్న ప్రాంతాన్ని, చేస్తున్న తీరును, పదార్థాల నిల్వలు చేసిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్వాహకులకు తెలిపారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక దృష్టి సారించారని... నిర్వహణలో ఎలాంటి లోపాలు జరిగిన కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు. పిల్లల భోజనం నాణ్యత విషయంలో ప్రభుత్వం రాజీ లేకుండా వ్యవహరిస్తుందని, అందుకు నిర్వాహకులు కూడా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గోపాలరావు, కూచిపూడి దిలీప్, గడ్డం శ్రీను,ఈర్ల దుర్గారావు ,గారు మేడ శ్రీనివాసరావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల తో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.




**మచిలీపట్నం మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లాలోని దివ్యాంగులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకుని జీవితంలో పైకి ఎదగాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విలంవ్చనిచ్చారం .బుధవారం సాయంత్రం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల యోగక్షేమాలను, పింఛను వస్తుందా లేదా అని అడిగి తెలుసుకుంటూ వారికి భోజనం స్వయంగా వడ్డించి వారితో కలిసి భుజించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగశక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకొని వారి జీవనోపాదులను మెరుగుపరుచుకోవాలన్నారు. ఎవరికైనా ఉపాధి కోసం ఆర్థిక సహాయం కావాలంటే సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు పర్యవేక్షకులు ప్రశాంతి విహెచ్పిఎస్ సంఘం అధ్యక్షురాలు స్వాతి నాయుడు హెచ్ హెచ్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రధాన పంట కాలువ పూడికతీత కు ప్రణాళిక సిద్ధం చేస్తున్న కూటమి నాయకులు....



**కృత్తివెన్ను మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకుకృత్తివెన్ను మండలం లోని ప్రధాన పంట కాలువను పరిశీలించి పూడికతీత పనులను చేయుటకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కూటమి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఒడుగు తులసి రావు, డి సి చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, డీసీ వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు కృత్తివెన్ను మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి యాదం రెడ్డి కొండ లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ రావూరి తాతాజీ శీతాల తాతాజీ తదితరులు పాల్గొన్నారు....

## దివ్యాంగ శక్తి దివ్యాంగులకు ప్రభుత్వం ఉగాది కానుక

- సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత
- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- దివ్యాంగులు ప్రయాణిస్తున్న బస్సును స్వయంగా నడిపిన ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం, మార్చి 18(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకం అమలుకు శ్రీకారం చుట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు.ఇబ్రహీంపట్నంలోని ఏపీఎస్ ఆర్టీసీ బస్సు డిపోలో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం నుంచి గొల్లపూడి వరకు దివ్యాంగులతో కలసి బస్సు ప్రయాణం చేశారు. గొల్లపూడిలో దివ్యంగులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దివ్యంగులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ముందుగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వయంగా బస్సును నడిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గత ఏడాది డిసెంబరు 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆ మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో దాదాపు లక్ష మందికి లబ్ధి కలుగుతుండగా, సీట్ల కేటాయింపులో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నారు.ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లు, 100 శాతం మూగ, చెవిటివారు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ఆర్టీసీ సిటీ, ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్న వారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది.

## విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో షాదీ ఖానాల అభివృద్ధికి కృషి చేస్తా

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఇఫ్తార్ విందులో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని)
ఇఫ్తార్ విందుకు హాజరైన వేలాదిమంది ముస్లిం సోదరులు








**విజయవాడ పశ్చిమ మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముస్లిం మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లిం, మైనారిటీల పక్షపాతి అని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గం చిట్టినగర్ ఈద్గా ప్రాంగణం లో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఇఫ్తార్ విందుకు ఎంపీ శివనాద్ తో పాటుగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె నాగులమీరా, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు..... హాజరై ముస్లిం సోదరులతో కలిసి విందు స్వీకరించారు. ముస్లిం సోదరులకు భోజనాన్ని స్వయంగా ఎంపీ శివనాథ్ వడ్డించారు... టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి ఫతావుల్ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ....విజయవాడ నగర అభివృద్ధిలో ముస్లిం సోదరుల పాత్ర గొప్పదన్నారు. గడచిన ఎంపీ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీ వచ్చిందంటే ముస్లిం సోదరుల అభిమానమే కారణమని ఎంపీ శివ నాథ్ అన్నారు. సుదీర్ఘకాలం నుంచి తమ కుటుంబం ముస్లిం కుటుంబాలతో కలిసి మెలసి ఉండే కుటుంబమన్నారు. విజయవాడ లో అన్ని కులాల వారు కలిసి మెలసి ఉండే సంస్కృతి ఉందని, ఇటువంటి సమైక్యంగా ఉన్న నగరం దేశంలో విజయవాడ మాత్రమే అన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలోను ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తిరువూరు లో ఇఫ్తార్ విందు ముస్లిం లకు ఇవ్వడం జరిగిందన్నారు. పార్లమెంట్ సమావేశాలు ఉన్నప్పటికీ రంజాన్ పర్వదినాలలో ఇఫ్తార్ విందులకు హాజరై ముస్లిం సోదరులతో గడపడం సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాసంలో...ప్రపంచ శాంతి కోసం అందరం కలిసి ప్రార్థిద్దాం అంటూ ఎంపీ పిలుపునిచ్చారు.జగ్గయ్యపేట, తిరువూరు పశ్చిమ నియోజక వర్గంలో కుమ్మరిపాలెంలో షాది ఖానా,ఈద్గా గ్రౌండ్ , చిట్టినగర్లో మోథీ మసీదు షాధిఖానా, అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయింపులు త్వరలోనే జరిగేలా చూస్తానని, వచ్చేయడాది రంజాన్ నాటికి ఆయా షాదీ ఖానాలు అభివృద్ధి చెందెలా చూస్తా అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జగ్గయ్య పేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ..టిడిపి కూటమి ప్రభుత్వం మైనార్టీ పక్షపాత ప్రభుత్వం అన్నారు. ముస్లింల సంక్షేమం టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న తదితరులు మాట్లాడుతూ... విజయవాడ పార్లమెంట్ పరిధిలో ముస్లిం మైనారిటీలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించే నాయకుడు ఎంపీ కేశినేని శివనాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, మైనారిటీ యువ నాయకులు సాహుల్ ఖాన్, పశ్చిమ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు టి అన్సార్, ప్రధాన కార్యదర్శి సుభాని, ముస్లిం మైనారిటీ నాయకులు జాహిద్, అజ్జీజ్, అమానుల్లా, ఫైజాన్, అలీ, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి అస్వస్థత...




**మచిలీపట్నం మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లో విద్యార్థిని అస్వస్థతకు గురైంది. 10వ డివిజన్ కేకేఆర్ గౌతమ్ పరీక్ష కేంద్రంలో బుధవారం హిందీ పరీక్ష జరుగుతున్న సమయంలో విద్యార్థిని ఒత్తిడికి గురై అస్వస్థత కు గురైంది.. పరీక్ష కేంద్రంలో ఉన్న ఏఎన్ఎం విద్యార్థినికి ఓ ఆర్ఎస్ఎల్ ద్రావణం ను ఇచ్చిన విద్యార్థిని అస్వస్థత తోనే ఉన్నట్లు తెలుస్తోంది.

## యోగా గురువు లంకె జనార్ధన్ కు ఉగాది పురస్కారం



**ఇబ్రహీంపట్నం, మార్చి 18(వార్తా ప్రభ ప్రతినిధి)** కొండపల్లి మునిసిపాలిటీ ఇబ్రహీంపట్నం చెందిన లంకె జనార్దన్ కు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం లభించింది. యోగా ద్వారా విశేష ఫలితాలు పొంది, పలువురికి అందించాలన్న తపనతో శాంతివన్ యోగా ఫౌండేషన్ స్థాపించి, యోగాను ప్రజలకు చేరువ చేసే విధంగా కృషి చేశారు.పల్లెల్లోను, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలోనూ ర్యాలీలు, సైకిల్ యాత్రలు, అవగాహనా సదస్సుల ద్వారా ప్రచారంతో యోగా పట్ల చైతన్య పరిచి నేర్పుతున్నారు. యోగ గురువులను తయారు చేస్తున్నారు.యోగా అంటే కేవలం ఆసనాలు కాదని పతంజలి యోగదర్శిని, అష్టంగయోగ, వివిధ సంప్రదాయ యోగా విధానాలను అవపోషణపట్టి అంకిత భావం, నిబద్ధతతో సేవలు అందించడం విశేషం.ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారానికి ఎంపిక చేసింది. ఉగాది పండుగనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకొనున్నారు. జనార్దన్ మాట్లాడుతూ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, అవార్డు తనకు ఎంపిక చేయటం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పరిశ్రమల్లో వేసవి భద్రతా తనిఖీలు

## - కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలతో ప్రత్యేక బృందాల చొరవ



**ఇబ్రహీంపట్నం, మార్చి 18(వార్తా ప్రభ ప్రతినిధి):** వేసవి నేపథ్యంలో పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర పారిశ్రామిక ప్రమాదాలు జరక్కుండా చూడటంలో భాగంగా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి (డీఐవో) ఎం.మధు తెలిపారు.బుధవారం ప్రత్యేక పారిశ్రామిక తనిఖీ బృందాలు కొండపల్లి ఐడీఏలోని నిఫ్టీ ల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పరిశ్రమల అధికారి మధు మాట్లాడుతూ పరిశ్రమలు, అగ్నిమాపక, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, పోలీసు, కార్మిక శాఖ, బాయిలర్, రెవెన్యూ, ఏపీఐఐసీ, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫార్మా, కెమికల్, సిమెంటు, బాణసంచా గోదాములు, ఎల్పీజీ బాట్లింగ్ యూనిట్లు, మధ్య, భారీ పరిశ్రమలు తదితరాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు సరిగా ఉన్నాయో లేదో చెక్‌లిస్టు ప్రకారం తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు. అగ్నిమాపక పరికరాల పనితీరు, ప్రమాదకర రసాయనాల నిల్వ విధానం, విద్యుత్ వ్యవస్థల స్థితిగతులు, భద్రతా పరికరాల ధ్రువపత్రాలు, కార్మికుల భద్రత తదితరాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కొండపల్లి ఐడీఏలోని ఇన్‌కెమ్ ల్యాబ్స్, రాణి లైఫ్ సైన్సెస్, నిఫ్టీ ల్యాబ్స్, ఆర్చ్ ల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు నిర్వహించామని, మాక్ డ్రిల్స్ కూడా చేస్తున్నట్లు పరిశ్రమల అధికారి మధు తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్త ఆకస్మిక మృతి...



**కృత్తివెన్ను మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బంటుమిల్లి పవర్ పేట లోని అంగన్వాడీ కార్యకర్త బేతపూడి సువర్ణ కుమారి, అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సువర్ణ కుమారి మృతదేహాన్ని సందర్శించిన సిడిపిఓ సముద్రవేణి, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వ ఆదేశానుసారం మట్టి ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు సువర్ణ కుమారి భర్త ఫ్రాన్సిస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రేవు నాగలక్ష్మి, కల్పవల్లి, శ్రవణ కుమారి, ఝాన్సీ లక్ష్మీ రాణి మరియు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సువర్ణ కుమారి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు....

# వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలి

మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు... ఎస్సై జె.తిరుమలరావు



**చేజర్ల మార్చి 18 (వార్తాప్రభ)** మండల పరిధిలోని ఉలవపల్లి ప్రధాన రహదారిలో చేజెర్ల మండల ఎస్సై జె.తిరుమలరావు బుధవారం వాహనాలు తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి.మీ ప్రాణం మీ కుటుంబ యోగ క్షేమాలు అన్నీ మీ చేతుల్లోనే ఉన్నాయి.ఎవరైనా హెల్మెట్ లేకుండా లైసెన్స్ లేకుండా ప్రయాణం చేస్తే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రతి ఒక్కరు ఈ నియమాలు పాటించాలని సూచించారు తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని అలా ఇచ్చినట్లయితే కఠిన కేసులు నమోదు చేసి ప్రభుత్వ శిక్షలకు అర్హులవుతారని తెలిపారు. మీ భద్రత మీ చేతుల్లోనే ఉంది ప్రమాదాలు జరిగే సమయం మనది కాదని ప్రతి ఒక్కరు ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి నడపరాదని అలా నడిపినట్లయితే వారి పైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సు హెల్మెట్ తప్పనిసరిగా వాహనదారులు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.

# రైతులు ముందస్తు ఖరీఫ్ సాగు చేపట్టాలి

రైతన్న మీకోసంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, మార్చి 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఈ ఏడాది రైతులు ముందస్తు ఖరీఫ్ సాగు చేపట్టాలని టీడీపీ నేతలు సూచించారు. మండల పరిధిలోని దాములూరు, చిలుకూరు, కాచవరం గ్రామాల్లో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు పెద్దిర రవి రైతన్నలకు పీఎం కిసాన్ నగదు రూ.20 వేలు జమ అయ్యిందా? లేదా? ఎరువులు సక్రమంగా అందుతున్నాయా? లేదో? అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. రైతుల నివాసాలకు స్వయంగా వెళ్లి రైతన్న మీకోసం పత్రాలు అందజేశారు. నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ గురించి వివరించారు. లాభసాటి వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో దాములూరు సర్పంచ్ చెరుకుమల్లి మధుసూదన రావు, పీఏసీఎస్ చైర్మన్ నల్లూరు అప్పారావు, వ్యవసాయ శాఖ అధికారి యడవల్లి రజని, సొసైటీ సీఈవో సతీష్ కుమార్, గ్రామ టీడీపీ నాయకులు చిట్టిబాబు, సుబ్బారావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శక్తే ఈనాడు దేశ భవిష్యత్తు

- డీటీసీ యం. పురేంద్ర



**విజయవాడ, మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళలు ఒకవైపు కుటుంబం రెండో వైపు ఉద్యోగ బాధ్యతలను నెరవేరుస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా ఉంటున్నారని డీటీసీ యం. పురేంద్ర అన్నారు.స్థానిక బందరు రోడ్డులోని డీటీసీ కార్యాలయంలో సోమవారంనాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డిటిసి ఎం పురేంద్ర ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా డిటిసి ఎం పురేంద్ర మాట్లాడుతూ మహిళా హక్కులు, మహిళా కార్మికులకు సమాన వేతనం, మెరుగైన పని పరిస్థితులు, ఓటు హక్కు మొదలగు వాటిపై ఆయన మహిళల ఉద్యమాలు చెప్పట్టారని ఆయన అన్నారు. దాని ఫలితమే ఈనాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, సాధికారత మరియు సమాజ అభివృద్ధిలో వారి పాత్రను గౌరవిస్తూ ప్రపంచవ్యాప్తంగా మహిళలను గౌరవించడం జరిగిందన్నారు. కుటుంబానికి ఆదారంగా, సమాజానికి ఆదర్శంగా, దేశ అభివృద్ధికి శక్తిగా మహిళలు నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. మహిళలను గౌరవించడం మన సమాజ పురోగతని, మహిళ శక్తే ఈనాడు దేశ భవిష్యత్తని ఆయన అన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులకు సన్మానం చేసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా ఉద్యోగులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు డిటిసి ఎం పురేంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు పద్మావతి, ఆర్ ప్రవీణ్, ఎస్ వెంకటేశ్వరరావు, ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షులు ఎం రాజుబాబు, మోటార్ వాహన తనిఖీ అధికారులు పద్మాకర్, ఉదయ్, అలీ,, గీతాంజలి, ప్రియదర్శిని,, దివ్య, కార్యాలయ పరిపాలన అధికారులు అబ్దుల్ సత్తార్, సత్యనారాయణ, లలిత, ఉష సుందరి, రిటైర్డ్ ఆర్టీఓ రాజారావు, ఉద్యోగులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడా కేతనం!!

- ముగిసిన 2025-26 స్పోర్ట్స్ హంగామా
- 21 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అద్భుత ప్రదర్శన
- ఖో-ఖో, వాలీబాల్ పోటీల్లో మెరిసిన 1,000 మంది క్రీడాకారులు
- క్రమశిక్షణ, శారీరక దృఢత్వమే లక్ష్యంగా క్రీడా పోటీల నిర్వహణ
- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంలో మరో ముందడుగు
- ఎన్టీపీసీ హెచ్.ఓ.పి. చందన్ కుమార్ సమంత





**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: మార్చి 18 (వార్తాప్రభ ప్రతినిధి)**క్రమశిక్షణ, శారీరక దృఢత్వమే లక్ష్యంగా క్రీడా పోటీల నిర్వహణ కొనసాగినట్లు ఎన్టీపీసీ హెచ్.ఓ.పి. చందన్ కుమార్ సమంత అన్నారు. ఈ మేరకు బుధవారం జ్యోతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025—26 గ్రామీణ క్రీడల కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది. రామగుండం, అంతర్గాం, పాలకుర్తి, కమాన్‌పూర్ మండలాల్లోని 21 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 1,000 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ముఖ్యంగా ఖో-ఖో, వాలీబాల్ పోటీలలో యువ క్రీడాకారులు అద్భుతమైన క్రీడా నైపుణ్యాన్ని, జట్టు స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ ముగింపు వేడుకకు హెచ్.ఓ.పి. చందన్ కుమార్ సమంత ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలను అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు, వారిలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, పోటీతత్వాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు , విద్యార్థుల సమన్వయంతో ఈ క్రీడా సంబరం విజయవంతమైంది. ఇలాంటి గ్రామీణ క్రీడా కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఎంతగానో దోహదపడతాయని అతిథులు కొనియాడారు. క్రీడల ద్వారా లభించే సామాజిక స్పృహ, పట్టుదల విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వెంకటేశ్వర్ నగర్ డివిజన్ బీజేపీ శ్రేణుల భారీ నిరసన

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వెంటనే కేటాయించాలని డిమాండ్

- బీజేపీ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్



**కూకట్ పల్లి, మార్చ్18(వార్తాప్రభ):**శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 248వ డివిజన్‌లో బుధవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టారు.దీనబంధు చివరస్త వద్ద పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు చేరుకుని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పేదలకు ఇళ్లు కేటాయించడంలో జరుగుతున్న ఆలస్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.అనంతరం కూకట్‌పల్లి మండల్ కార్యాలయానికి భారీ ర్యాలీగా వెళ్లిన బీజేపీ నాయకులు, తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో స్పష్టంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. పేదల సంక్షేమమే తమ లక్ష్యమని, గృహ వసతి కల్పనలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం బీజేపీ డివిజన్ అధ్యక్షులు పంతంగి బాలు యాదవ్ ఇందులో ప్రబారి సీహెచ్ స్రవంతి,జీఎస్ శ్రీకాంత్ యాదవ్, సంపత్, వేణు, భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పర్వతల యాదవ్, భాస్కర్ గౌడ్, గోపాల్ రావు, గోవర్ధన్ చారి, నరసింగరావు, మహిళా అధ్యక్షురాలు మమత, స్టేట్ నాయకులు సాయి, సెక్రటరీ రజిని, లలిత రెడ్డి, మహేష్, శివకుమార్, మహేందర్ కుమార్, ఎర్రన్న, లోకేష్, శ్రీనివాసులు, కనక చంద్రం, నరసింహ, భరత్, కిషోర్, రాఘవ, నరేంద్ర, కేశవులు, కిరణ్, దుర్గేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజూ కొనసాగిన కూల్చివేతలు

**● కావ్య అవెన్యూలో అక్రమ నిర్మాణం నేలమట్టం! ● మున్సిపల్ అధికారుల ఉక్కుపాదం - హెచ్.నెం: 8-5/724 భవనం కూల్చివేత. ● అనుమతులు లేని కట్టడాలపై నిజాంపేట్ మున్సిపాలిటీ స్పెషల్ డ్రైవ్. ● డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది.**







**నిజాంపేట్, మార్చి 18, (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు తమ ఉక్కుపాదాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం రెండో రోజు కూడా కూల్చివేతల పర్వం కొనసాగింది. నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను అధికారులు లక్ష్యంగా చేసుకున్నారు.

**కావ్య అవెన్యూలో భారీ కూల్చివేత** డెప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు సిబ్బంది కావ్య అవెన్యూ లో తనిఖీలు చేపట్టారు. అక్కడ హౌస్ నంబర్: 8-5/724 లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని గుర్తించి, భారీ యంత్రాల సాయంతో కూల్చివేశారు. నిన్న ప్రగతినగర్, రెడ్డి అవెన్యూలో మొదలైన ఈ కూల్చివేతలు నేడు కావ్య అవెన్యూకు చేరుకున్నాయి.

**కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలి** అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో కూడా ఈ తనిఖీలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు. ప్రజలు ఇళ్లు లేదా ప్లాట్లు కొనుగోలు చేసేటప్పుడు మున్సిపల్ అనుమతులు ఉన్నాయో లేదో కచ్చితంగా సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ, టౌన్ ప్లానింగ్ అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

టిడిపి ముఖ్యనేతలకు ఏపియంపిఏ అధ్యక్షులు కాకరపర్తి రమేష్ వినతి





**జగ్గయ్యపేట మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జగ్గయ్యపేట పట్టణంలో జయప్రద ఫౌండేషన్ వారు జర్నలిస్టు కుటుంబాలకు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య),కె డిసిసి బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం,మాజీ యం.యల్.సి తొండపు దశరథ జనార్ధన్,పి4 చైర్మన్ పి కుటుంబరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు నేతలను సన్మానించి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఏపియంపిఏ జగ్గయ్యపేట అధ్యక్షులు కాకరపర్తి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికి నిబంధనలను సడలించి అక్రెడిటేషన్ ఇవ్వాలనీ,జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో పాత్రికేయులందరికి సుమారు 3 నెలలో ఉచితంగా ఇండ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించి,గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక చేయూతని అందించాలనీ,.పాత్రికేయుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,సంక్షేమ నిధికి 50 కోట్లు కేటాయించాలనీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాలలో అమలులో ఉన్న విధంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలనీ,.పాత్రికేయులకు ఉచిత రైల్వే పాస్ లను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని,పాత్రికేయులు ప్రయాణించే కారుకు ఉచిత టోల్ గేట్ సౌకర్యాన్నీ కల్పించాలన్నారు.జగ్గయ్యపేట నుండి విజయవాడ వైపు గల ఉన్న రెండు టోల్ గేట్ కి పాత్రికేయుల కార్లకు ఉచిత టోల్ గేట్ ని తమరి సిఫార్సు తో కల్పించాలనీ,పాత్రికేయుల విధి నిర్వహణలో భాగంగా కావాల్సిన కెమోరాలకు,సెల్ ఫోన్ లకు,ఆడియో,వీడియో కి సంబంధించిన వస్తుల కొనుగోలు కోసం ప్రభుత్వ సబ్సిడీ తో అందించాలనీ కోరారు. ఏపీఎంపీఏ కి సంబంధించిన జగ్గయ్యపేట కమిటీ కి ప్రభుత్వం ఉచితంగా స్థలాన్ని కేటాయించాలని,జగ్గయ్యపేట నియోజకవర్గంలో గల మండలాలు వారీగా గల ప్రెస్ క్లబ్ అనేది ఆయా మండలాలలో గల పాత్రికేయులందరిది కాదని తమరు గమనించాలన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గంలో గల మండలాలలో గల ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు పెద్ద,చిన్న అని తేడా చూపించకుండా ప్రెస్ కవర్ కోసం పాత్రికేయులందరిని ఆహ్వానించేలా,సీరియల్ ప్రకారం అడ్వర్టైజ్మెంట్ ఇప్పించేలా చూడాలని ఎమ్మెల్యే తో పాటు టిడిపి అగ్ర నాయకులను కోరారు.మండల కేంద్రాలలో పాత్రికేయుల నైపుణ్యాన్నీ పెంచడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ ద్వారా ఉచితంగా శిక్షణ అందించాలని,పి4 లో భాగంగా జర్నలిస్టు లకు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫిషనల్ అసోసియేషన్ (ఏపియంపిఏ) జగ్గయ్యపేట నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు కాకరపర్తి రమేష్,కార్యదర్శి గడ్డం రాంబాబు,జిల్లా కార్యదర్శి కళ్యాణపు సూర్యప్రకాశరావు,జిల్లా కమిటీ సభ్యులు మెటికల శ్రీనివాసరావు,కమిటీ నాయకులు బేతు రంగా,మాల్యాద్రి(వంశీ),బి యశ్వంత్,కరిసే మధు,బాణావత్తు సురేష్,తాళ్ళూరి దుర్గారావు,బొందిలి అమర్ సింగ్,పుష్ప,కాకరపర్తి సోమేశ్వరావు,యంద్రాతి రాకేష్,గోళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది నాడు మంచి పనులను ప్రారంభిద్దాం

- మానవత ఉగాది పురస్కారాల ప్రధాన సభలోడీఎస్పీ ధర్మేంద్ర



**మచిలీపట్నం మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఉగాది తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని, మంచి పనులను ఉగాదినాడే శ్రీ కారం చుట్టాలని డీఎస్పీ కె ధర్మేంద్ర అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సన్ స్టార్ స్కూలులో బుధవారం వివిధ రంగాల్లోని ప్రముఖులకు ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సభలో డీఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ రంగాల్లోని ప్రముఖులకు అవార్డులను అందజేశారు. విద్యావేత్తదిట్టకవి వెంకటేశ్వరరావు, సిరికవి డా. చింతలపాటి మురళీకృష్ణ, ఎఎంవో రెడ్రౌతు శ్యామ సుందర రావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు వేమూరి వాణి, బాలాజీ విద్యాలయం కరస్పాండెంట్ కొమరగిరి చంద్రశేఖర్, అంతర్జాతీయ అథ్లెటెక్స్ విన్నర్ బండి విధ్యారేఖ, ప్రముఖ సంగీత విద్యాంసురాలు కాళీపట్నపు ఉమ, సప్తశత అవార్డుల గ్రహీత పన్యారపు సాంబశివరావు, ప్రముఖ కవయిత్రి ఓలేటి ఉమాసరస్వతి, భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్ర ప్రసాద్, మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డా. పొన్నం తేజస్విని, బాడీబిల్డర్ బీరం ప్రశాంత్ లకు ఉగాది పురస్కారాలు అందజేశారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ ధర్మేంద్ర, బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మానవత విద్యానిధి కన్వీనర్ పి శ్రీరాం, జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, ఉపాధ్యక్షుడు బొమ్మిడి స్వామి, ఆదిత్యా తదితరులు మాట్లాడారు.

# గోపి నగర్ బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడండి

-డిప్యూటీ కలెక్టర్ కు బి.సి.నేత బేరి రామచందర్ యాదవ్ వినతి



**హైదరాబాద్, మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భూ కబ్జాలు కాకుండా కాపాడాలని బీసీ హాస్టల్ స్థలాన్ని,ప్రభుత్వ భూమిని కాపాడి ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలాలు ముఖ్యంగా బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించటం జరిగింది. గోపి నగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణం మరియు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయటానికి ప్రయత్నం జరిగిందని దయచేసి ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . కళ్యాణమండపం పేదలకు నిర్మించడానికి కార్పొరేటర్, ఎమ్మెల్యే లు కూడా హామీ ఇవ్వడం జరిగిందనీ, కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ పేదలకు అనుకూలంగా ఉంటుందని విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది. ముఖ్యంగా అంబేద్కర్ భవనం బీసీ హాస్టల్ మధ్యన పక్కన ఖాళీ స్థలం ఉందనీ, కమిటీ హాల్ కళ్యాణమండపం గురించి శాంక్షన్ అయినట్టు కూడా ఎమ్మెల్యే ద్వారా తెలిసిందన్నారు.పక్కనే స్కూల్ కూడా ఉంది ఆ స్కూల్లో పదవ తరగతి వరకు విస్తరిస్తే స్థలం కూడా అవసరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బట్టు రాజు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్‌సెక్రెటరీ హరికృష్ణ చారి, రవీంద్ర చారి, సుభాష్ ,రవి చారి సతీష్ చారి తదితరులు పాల్గొనడం జరిగింది .

## ఆదిత్యలో ఘనంగా ఉగాది సంబరాలు



**కాకినాడ : మార్చి 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల అనుబంధ సంస్థ ఆదిత్య స్కూల్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో ముందుగా ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించామని స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ప్రిన్సిపాల్ డి. బ్యూలా తెలియజేసారు. ముఖ్య అతిథులుగా ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ జి .సత్య పాల్గొన్నారు.డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ముందుగా విద్యార్థులకు కొత్త సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సరంగా తెలుపుతూ, ఈ కొత్త సంవత్సరాని కి,లక్ష్యాలు పెట్టుకుని మంచి పనులు ప్రారంభిస్తారని, విద్యార్థులందరూ మంచి ఆయురారోగ్యాలతో పాటు అకాడమిక్స్ పై కూడా దృష్టి పెట్టి మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డి. బ్యూలా మాట్లాడుతూ ఉగాది జీవితంలో ఆనందం- దుఃఖం వంటి అనుభవాలను సూచిస్తుందని, ఉగాది రోజున పంచాంగ శ్రవణం చేస్తారని, తెలుగు ప్రజల కొత్త సంవత్సరం ఈ ఉగాది రోజు నుంచే మొదలవుతుందని, మన సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేస్తుందని, ఇది ఐక్యత, ఆనందం, శుభారంబాల పండగగా భావిస్తారని, ఈ ఉగాది సంబరాలను పురస్కరించుకుని విద్యార్థులు మనసులో మంచి ఆలోచనలు పెట్టుకొని కొత్త ఆశలు ఆశయాలతో ఈ కొత్త సంవత్సరాన్ని ప్రారంభించి మంచి విజయాలు సాధించాలని, ఈ ఉగాది మీ జీవితంలో తీపి, పులుపు, చేదు, ఎలాగో అలాగే సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం, నింపాలని ఆశిస్తూ... ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా ట్రెడిషనల్ డ్రెస్ వేసుకుని రావడం, ఉగాది పచ్చడి తయారు చేయడం, ట్రెడిషనల్ డ్రెస్, డాన్స్ వంటి పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేయడం. జరిగింది. ఈ ఉగాది సంబరాలలో విద్యార్థులతోపాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రేమల్లె జిల్లా పరిషత్ పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

● విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే

● అన్నదాతల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తుంది : యార్లగడ్డ




**హనుమాన్ జంక్షన్, మార్చి 18 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రేమల్లె గ్రామంలో గన్నవరం ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ తీరును, విద్యార్థులకు అందుతున్న వసతులను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాల మెనూను పరిశీలించడమే కాకుండా, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా పరీక్షించారు. వంటశాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితులను, పరిశుభ్రతను తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాముఖ్యతనిస్తూ వంట గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సాధారణంగా మిడ్ డే మిల్స్ ఉదయం 10:30 గంటల ప్రాంతంలో సిద్ధం కావాల్సి ఉండగా, 12 గంటల తర్వాత ఎందుకు పెడుతున్నారని ఆయన ఆరా తీశారు. దీనిపై విద్యార్థులు స్పందిస్తూ, తామే మధ్యాహ్నం 12 గంటలకే భోజనం చేస్తామని చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే, వారు చదువులో రాణించాలని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కష్టపడాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ అదే గ్రామంలో 'రైతన్న మీ కోసం' వారోత్సవాల్లో పాలొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన స్థానిక రైతులతో నేరుగా సమావేశమై వారి సాగు కష్టాలను, క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అన్నదాతల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు ఖాతాలో నేరుగా నగదు జమ చేసే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని, రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేలా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కొల్లూరు చంద్రకాంత్, క్లస్టర్ ఇన్చార్జి కలపాల కుమార్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల వెంకట గోపాలకృష్ణ, మొవ్వ వెంకటేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, యూనిట్ ఇన్చార్జి గుడివాడ విజయానంద్, చింతల వెంకట అప్పారావు, ఈడే నారాయణ, కొనగళ్ళ దుర్గారావు, బాణావతుల ఆదియ, తిరివీధుల మరియదాసు, కలపాల రాధాకృష్ణ, కొమ్మారెడ్డి రాజేష్, చిన్నాల లక్ష్మీనారాయణ, యనమదల సుధాకర్, తొమ్మండ్రు వంశీ, చల్లగుల్ల లోకేశ్వరరావు, కర్ర ప్రసాద్ పాల్, మండాది రవీంద్ర, రాజులపాటి నాగరాజు, సొంగా భాస్కర్, చోదిమెళ్ళ శేషు, రాజబాబు, చేబత్తిన వంశీ, బేతాళ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ రంగాలలోని నిష్ణాతులను సన్మానించడం అభినందనీయం

● రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల మహిళా విభాగపు రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి




**విజయవాడ,మార్చి 18 (వార్తాప్రభ) :** వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులను ఎంచుకుని వారిని సత్కరించడం అభినందనీయమని విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకురాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి అన్నారు. మంగళవారం రాత్రి విజయవాడ హనుమంతరాయ గ్రంథాలయంలో తేజ ఆర్ట్స్ సాంస్కృతిక సంస్థ ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన పురస్కార వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో గొప్ప సేవకులను విద్యావంతులను గుర్తించి గత 25 సంవత్సరాలుగా ఈ పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. ఇంతటి పెద్ద కార్యక్రమాలని నిర్వహిస్తున్న సంస్థ ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, తేజ ఆర్ట్స్ అధ్యక్షుడు మూర్తి రాజు లను అభినందించియున్ని అన్నారు. సన్మాన గ్రహీత నేత్ర వైద్యులుగా అత్యంత ప్రసిద్ధి చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ కోలా విజయ శేఖర్ మాట్లాడుతూ ఆయన నేత్ర వైద్యులుగా ఎన్నో సేవలు అందించడంతో పాటు ఐదు వేల మందికి ఉచితంగా ప్రతి సంవత్సరం పేదలకు కేటరాక్ట్ ఆపరేషన్లు చేస్తానని ఇప్పటివరకు దాదాపు 500 మందికి చేశానని అన్నారు. డొనేషన్ ద్వారా నేత్రదానం స్వీకరించి చూపు రప్పించాను ఇది తనకు ఎంతో సంతృప్తినిచ్చే సేవని అన్నారు. అదేవిధంగాసమాజ సేవకులు సింహాచలం దంపతులను ఆ గౌరవంగా పేదవారినప్పటికీ వారు నిర్వహించే అన్నదానాలను సేవా కార్యక్రమాలను గుర్తించి ఆ ఈ దంపతులకు ఆ దంపతులను దుశ్శాలువాతో సన్మానం చేసి మెమొంటోతో సాంబశివరావు, మూర్తి రాజులు లు సత్కరించారు. నిర్మాత, దర్శకులు అగసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను నిర్మాతగా దర్శకునిగా నటుడిగా సినిమాలు, షార్ట్ ఫిల్మ్స్, తీసానని అన్నారు. నటనపై ఆసక్తి ఉండి నటించాలని ఆసక్తి వున్నవారు తనను కలిస్తే తాను ఛాన్స్ ఇస్తానని పేర్కొన్నారు. ఎంతోమందిని ప్రోత్సహిస్తున్నా నని అన్నారు. తదనంతరం ప్రఖ్యాత ఆయుర్వేద వైద్యులు, సినీనటులుడాక్టర్ కూరపాటి శ్యామ్ ధన్ మాట్లాడుతూ ఆయుర్వేదం ద్వారా సమాజానికి సేవ చేస్తూ సినిమాలలో నటిస్తున్నాన్నారు. ఏ ఏ పదార్థాలు తినడం ద్వారా మన నిత్యజీవితంలో రోగాలను ఎదుర్కొనవచ్చో చక్కటి పాట ద్వారా వినిపించారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శాంతి శివరామప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తేజ ఆర్ట్స్ సాంస్కృతిక సంస్థ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున నిర్వహించడం అభినందనీయమని అన్నారు.వివిధ రంగాలలోని నిష్ణాతులైన వారికి తనతో సత్కారాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.పాటల పోటీలలోని విజేతలకు నగదు, మొమెంటోలను అతిథులచే అందచేశారు.తొలుత ఎన్టీఆర్ వేషధారణలో, అల్లు రామలింగయ్య పాటలకు నృత్యాలు చేయడం పలువురిని ఆకర్షించాయి.కార్యక్రమంలో పలువురు కళాకారులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకులు మాటలు విడ్డూరం..




**కంచికచర్ల,మార్చి 18 (వార్తాప్రభ) :** మండలంలో దేవాలయ భూములు కాజేశారని వైకాపా ఎమ్మెల్సీ మొండితోక ఆరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు లు మాట్లాడటం విడ్డూరంగా ఉందని పలువురు దేశం నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశం నందు ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు దేశం నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం కంచి కచర్ల మండల పార్టీ అధ్యక్షులు ఎఎంసి చైర్మన్ కోగంటి బాబుపై వైకాపా నాయకులు చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించడం జరిగినది. దేవాదాయ భూములు కాజేశారని వైకాపా నాయకులు మాట్లాడటం దొంగే దొంగ అన్నట్లుగా ఉన్నదన్నారు. ఈ భూములపై కంచికచర్ల మండల తాసిల్దార్ నరసింహారావు దేవాలయ భూములు ఎక్కడ కూడా పేరు మార్పు గాని, వేరే వారి పేర్లు మార్చటం జరగలేదని వివరణ ఇవ్వడం వైకాపా నాయకులు తెలుసుకోవాలన్నారు.కంచిక చర్ల మార్కెట్ యార్డ్ నందు శనగల కొనుగోళ్లలో 310 రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపణ చేయడం సరి అయినది కాదన్నారు. వైకాపా పరిపాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర లభించగా రైతులు ఆత్మహత్య చేసుకున్నా విషయాలు వైకాపా నాయకులు మర్చిపోవద్దని హెచ్చరించారు. సరైన వాస్తవాలు లేకుండా అసత్య ప్రచారాలు చేయటం మానుకోవాలని వారు మండిపడ్డారు. గత వైకాపా పాలనలో నియోజకవర్గంలో ఎంత అవినీతి అక్రమ పాలన జరిగినదో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అన్నారు. వైకాపా ఐదేళ్ల పరిపాలనలో ధోచుకోవటం దాచుకోవటం తో సరిపోయిందనే విషయం గుర్తుంచుకోవాలని వారు దుయ్యబట్టారు. ఇప్పటికె రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు 11 సీట్లు కే పరిమితమైన వైకాపాకు ఇంకా బుద్ధి రాలేదని, ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే రానున్న రోజుల్లో డిపాజిట్లు కూడా రాని పరిస్థితి నెలకొంటుందని టిడిపి నాయకులు ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు వేమా వెంకట్రావు, టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా కిషోర, రాష్ట్ర బీసీ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు, విజయవాడ మైనార్టీ నాయకులు ఎండి అల్లి పాషా, పెండ్యాల, పేరకలపాడు సర్పంచులు షేక్ షబ్బీర్. మన్నేసాత్విక, సొసైటీ అధ్యక్షులు మోరకొండ ఏడుకొండలు, గుత్తరత్నం, చిది రాల భరత్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు గుర్రం రామకృష్ణ ఎంపరాల వెంకటేశ్వరావు (హోమ్ మినిస్టర్) ఏఎంసి డైరెక్టర్ షేక్ మస్తాన్ రొంపిచర్ల శ్యాము, మండల టిడిపిపార్టీ ఉపాధ్యక్షులు గుత్త ఓంకార్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శేషంకనరత్నం వాసు బర్రె శంకర్రావు బర్రె మాదాసు సురేష్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడిది శ్రీనివాసరావు, దాసరి రాము, తేల్ల కోటేశ్వరరావు, బి రామకృష్ణ, భానవాత్ సైదులు, బాణా వత్ సుధాకర్, ఓర్సు రాజేష్, నగరికంటి ఏసోబు, కొండూరు శరత్, షేక్ మున్ని, పఠాన్ బాజీ ఖాన్ తదితర దేశం నాయకులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులతో కలిసి బస్సు ప్రయాణం, భోజనం చేసిన యార్లగడ్డ




**హనుమాన్ జంక్షన్, మార్చి 18 (వార్తాప్రభ) :** దివ్యాంగుల సాధికారతకు కొత్త శక్తినిచ్చేందుకు దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ప్రగతి దిశగా పయనించేందుకు ఈ పథకం దోహదం చేస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ, కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం రూపొందించిన దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం హనుమాన్ జంక్షన్ బస్ స్టాండ్‌లో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం వారితో కలసి బస్సులో ప్రయాణించారు. 40 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగిన వారు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ వంటి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేలా ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించింది. బస్సు ప్రయాణం అనంతరం గన్నవరం ఎంపీడీవో కార్యాలయం నందు దివ్యాంగులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో యార్లగడ్డ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు హామీ తరహాలోనే, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దివ్యాంగులకు కూడా ఈ సౌకర్యం కల్పించడం సంతోషకరమన్నారు. గన్నవరం నియోజకవర్గంలో దాదాపు 42 వేల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వాడుకుంటున్నారని, దీనివల్ల ఆ కుటుంబాలకు సుమారు 11 కోట్ల 37 లక్షల రూపాయల ఆదా అవుతోందని వివరించారు. అలాగే, నియోజకవర్గంలోని దివ్యాంగులకు గతంలోనే 108 ట్రై సైకిల్స్ ఇచ్చామని, రాబోయే రోజుల్లో మిగిలిన వారికి ప్రభుత్వం ద్వారా లేదా తన సొంత నిధులతో ఎలక్ట్రిక్ ట్రై సైకిల్స్ పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రయాణికులు కూడా దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి, బస్సుల్లో వారికి సీట్లు కేటాయించి సహకరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిపై యార్లగడ్డ మాట్లాడుతూ రామవరప్పాడు, ప్రసాదంపాడు వంటి ప్రాంతాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (ఎవీజ) లో కలిపితేనే డ్రైనేజీ, మంచి నీటి సమస్యలు పరిష్కారమవుతాయని, దీనిపై ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. రామవరప్పాడు లో 33 ఖం సబ్ స్టేషన్, మూడు వాటర్ ట్యాంకుల ఏర్పాటుతో పాటు కట్ల మీద రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. రోడ్ల విస్తరణ విషయంలో ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా, వ్యాపారులను ఒప్పించి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియా విస్తరణ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని, అలాగే భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా గన్నవరం నియోజకవర్గంలో మే నెల నుండి నిరుద్యోగుల కోసం ఉచిత ఏఐ (AI) ట్రైనింగ్ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, గన్నవరం ఎఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, దయాల రాజేశ్వరరావు, గూడపాటి తులసిమోహన్, చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, అట్లూరి శ్రీనివాసరావు, జాస్తి శ్రీధర్, పుట్టా సురేష్, బోడపాటి రవి, వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ల గోపాలకృష్ణ, మొవ్వ వెంకటేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, గుజ్జర్లపూడి బాబురావు,చిన్నాల లక్ష్మీనారాయణ, దుట్టా శ్రీమన్నారాయణ, మేడేపల్లి రమ, తులిమిల్లి ఝాన్సీ, వడ్డిల్లి లక్ష్మీ, బేతాళ ప్రమీల రాణి, కొమ్మారెడ్డి రాజేష్, చింతల వెంకట అప్పారావు, నాగప్రసాద్, అమలదాస్, పాలడుగు నాని, కొమ్ముురాజు సుధీర్, మద్దినేని వెంకటేశ్వరరావు, రంగారావు, సందీప్, మొవ్వ వేణుగోపాల్, కర్రా ప్రసాద్ పాల్, కత్తుల జాన్సన్, మాతంగి వెంకటేశ్వరరావు, మండాది రవీంద్ర, జాస్తి భూపతి, రాజులపాటి నాగరాజు, కొల్లూరు చంద్రకాంత్, బేతా శేషుకుమార్, చలసాని శ్రీనివాసరావు, మాదల శ్రీనివాసరావు, బండి భాస్కర్, జాస్తి ఫణి, లింగం శ్రీధర్, పొట్లూరి ఫణి, కంచర్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# యడవల్లికి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం..



**నూజివీడు,మార్చి 18 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం బత్తులవారిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ యడవల్లి శ్రీనివాసరావుకు అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర సృజనాత్మకత, రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతికశాఖల ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరగనున్న ఉగాది వేడుకల్లో ఈ పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్‌కళ్యాణ్ చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందుకోబోతున్నారు. జర్నలిజంలో అభ్యుదయ రచనలు సాగిస్తూ, సమాజాభ్యుదయమే లక్ష్యంగా కృషిచేస్తున్నందుకు రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మకత శాఖ శ్రీనివాసరావును ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఎంఎ, బిఇడి చేసిన ఆయన గత 28 సంవత్సరాలుగా జర్నలిస్టుగా సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. సామాజిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన రచనలు, ఆర్టికల్స్ ఉంటాయి. 1996లో జర్నలిస్టు వృత్తిలోకి ప్రవేశించిన ఆయన విజయవాడ, గుంటూరు, కాకినాడ తదితర ప్రాంతాల్లో పనిచేశారు. ఇప్పటి వరకు ఆయన కలం నుండి 2000కు పైగా సామాజిక చైతన్య వ్యాసాలు వెలువడ్డాయి. 15 అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను సమర్పించడంతో పాటు, పలు ప్రపంచ స్థాయి కవిసమ్మేళనాల్లో పాల్గని తెలుగు సాహితీ పరిమళాలను వెదజల్లారు. యువతకు కెరీర్ గైడెన్స్, కరెంట్ అఫైర్స్ వంటి అంశాలపై నిరంతరం పలు అంశాలపై ఆర్టికల్స్ రాస్తూ అవగాహన కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. ప్రకృతి, పర్యావరణం, ప్రపంచీకరణ, సామాజిక సమస్యలే ఇతివఅత్తంగా ఆయన రచనాంగ ప్రయాణం సాగుతోంది. సినీ రంగంపై ఉన్న మక్కువతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రాణిస్తూ, వెండితెరపై కూడా తన ప్రతిభను చాటుకుంటున్నారు. టాలీవుడ్ సమస్యలపైనా, ఆంధ్రాలో తెలుగు పరిశ్రమ విస్తరణకు ఉన్న అవకాశాలపైన పలు ఆర్టికల్స్ రాశారు. నిరుపేద గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆయన చిన్ననాటి నుంచే కవితలు రాయటం ప్రారంభించారు. పాఠశాల, కళాశాలస్థాయిలోనే పలు కవితలు రాసి పత్రికలకు పంపగా కొన్ని అచ్చయ్యాయి. నాటి నుంచి నేటి వరకూ ఆయన రచనావ్యాసాంగంలో ముందుకు సాగుతున్నారు. దాదాపు రెండు దశాబ్దాలకాలంగా సాహితీరంగంలో ముందుకు సాగుతున్నారు. చాలా ఆర్టికల్స్ రాశారు. కవితలు రాస్తున్నారు. పలు పత్రికల్లో ఆయన రాసిన ఆర్టికల్స్, కవితలు అచ్చయ్యాయి. పలు సాహిత్యవేదికలపై సన్మానాలను అందుకున్నారు. పలు సంస్థల ద్వారా ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ప్రకృతి, ప్రేమ, అనుబంధాలు, శ్రమ సౌందర్యం, సంఘం, సమాజం, కుటుంబం, తెలుగుభాష గొప్పదనం, నిరుద్యోగం, మహిళా సమస్యలు, ప్రపంచీకరణ తదితర అంశాలపై పలు కవితలు రాశారు. పలు జాతీయస్థాయి వేదికలపైన పరిశోధనా పత్రాలను సమర్పించారు. అభ్యుదయ కవి, రచయితగా ఆయన వందలాది కవితలు రాశారు. పలు వేదికలపైన ఉత్తమ జర్నలిస్టుగానూ, కవిగానూ, రచయితగానూ సన్మానాలు అందుకున్నారు. స్వామి వివేకానంద జాతీయ పురస్కారం, మదర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డు, గురజాడ అప్పారావు జాతీయస్థాయి సాహిత్య పురస్కారం, పలు సంస్థలు ఉగాది కవితా పురస్కారాలను అందజేశాయి. తానాబుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కవితలు, సెమినార్లు, ప్రపంచస్థాయి కవి సమ్మేళనాల్లో స్థానం సంపాదించుకున్నారు. శ్రీనివాసరావురే రాష్ట్ర స్థాయి పురస్కారం దక్కడం పట్ల సాహిత్య, కళా, సినీ రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# జాదూగర్ సికిందర్ ఇంద్రజాల విన్యాసాలు

● నేటి నుంచి మ్యాజిక్ షోలు...అబ్బురపరిచే డైనోసార్ భ్రమ బెర్ముడా ట్రయాంగిల్ విన్యాసాలు



**అమలాపురం,మార్చి 18 (వార్తాప్రభ) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు అద్భుతమైన వినోదాన్ని అందించేందుకు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెజీషియన్ సూపర్ స్టార్ జాదూగర్ సికిందర్ అమలాపురం చేరుకున్నారు. స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వేదికగా నేటి నుండి ఈ మ్యాజిక్ షోలు ప్రారంభం కానున్నాయి.రాబోయే 20 రోజుల పాటు ప్రతిరోజూ రెండు ప్రదర్శనలు ఉంటాయి.మొదటి షో: సాయంత్రం 5:00 నుండి 7:00 గంటల వరకు. రెండవ షో: రాత్రి 7:00 నుండి 9:00 గంటల వరకు.షోలు ఏర్పాటు చేశామని తెలిపారు.గతంలో ముంబై,ఢిల్లీ, హైదరాబాద్ వంటి మహానగరాల్లో 10 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన సికిందర్ బృందం, ఇప్పుడు అమలాపురం ప్రేక్షకులను అలరించనుంది.ఈ షోలో ప్రత్యేకంగా డైనోసార్ భ్రమ రహస్యాలతో కూడిన 'బెర్ముడా ట్రయాంగిల్' ప్రభావం, గగుర్పాటు కలిగించే వినూత్న ఇంద్రజాల విన్యాసాలు ప్రదర్శించనున్నారు. వీటితో పాటు కడుపుబ్బ నవ్వించే కామెడీ మ్యాజిక్ కూడా ప్రేక్షకులకు ప్రత్యేక అనుభూతిని ఇవ్వనుంది.ఈ ప్రదర్శనలకు సంబంధించిన ఏర్పాట్లపై నిర్వాహకుడు ఏ.కే. బాబు మాట్లాడుతూ కొత్త శైలి,సరికొత్త అనుభవంతో ప్రతిరోజూ రెండు షోలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కోనసీమ జిల్లా ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనను తిలకించాలని ఆయన కోరారు.ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి కావడంతో అమలాపురంలో మ్యాజిక్ సందడి మొదలైంది. ప్రదర్శన సమయాలు, టిక్కెట్ల వివరాల కోసం నేరుగా అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్ద సంప్రదించవచ్చు అని తెలిపారు.

# ఉగాది పురస్కారానికి ఎంపికైన ఓర్లగొంది తిప్ప మెరైన్ ఏ ఎస్ ఐ జయ రామమూర్తి...



**కృత్తివెన్ను,మార్చి 18 (వార్తాప్రభ) :** కోస్టల్ సెక్యూరిటీ విభాగంలో డిప్యూటేషన్ పై కృత్తివెన్ను మండలం ఒర్ల గొందితిప్ప సిఎస్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న వల్లూరు జయరామమూర్తి కి 2026 ఉగాది ఉత్తమ సేవా పథకానికి ఎంపికయ్యారు.1990లో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో కృష్ణాజిల్లాలో చేరి, 2012లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం కోస్టల్ సెక్యూరిటీ విభాగంలో ఒర్లగొందితిప్ప సి ఎస్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న జయరామమూర్తి 2017లో రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవా పథకం, 2020లో డి జి పి కమాండర్ డిస్క్ కాంస్య మెడల్ ను, 2025లో డి జి పి కమాండర్ డిస్క్ సిల్వర్ మెడల్ తో పాటు పోలీస్ శాఖ నుంచి 95 రివార్డులను ఆయన అందుకున్నారు. జయరామమూర్తికి ఉగాది పురస్కారం లభించడంతో పలువురు అధికారులు ఆయనను అభినందించారు....

# కొండపల్లి ఐడీఏలోని పరిశ్రమల్లో అధికారులు తనిఖీలు




**జి.కొండూరు,మార్చి 18 (వార్తాప్రభ) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కొండపల్లి ఐడీఏలో బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు న్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి (డీఐవో) ఎం.మధు తెలిపారు.వేసవి నేపథ్యంలో పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలతో పాటు ఇతర పారిశ్రామిక ప్రమాదాలు జరకుండా ముందస్తుగా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు.కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశాల తో జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రత్యేక పారిశ్రామిక తనిఖీ బృందాలు కొండపల్లి ఐడీఏ లోని నిఫ్టీ ల్యాబ్స్ ఇతర పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించాయని పేర్కొన్నారు. పరిశ్రమలు, అగ్నిమాపక, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, పోలీసు, కార్మిక శాఖ, బాయిలర్, రెవెన్యూ, ఏపీఐఐసీ, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు మధు తెలిపారు.ఫార్మా, కెమికల్, సిమెంటు, బాణసంచా గోదాములు, ఎల్‌పీజీ బాట్లింగ్ యూనిట్లు, మధ్య, భారీ పరిశ్రమలతో పాటు ఇతర కంపెనీలలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు సరిగా ఉన్నాయో లేదో చెక్‌లిస్టు ప్రకారం తనిఖీలు చేస్తున్నట్లు వివరించారు.అగ్నిమాపక పరికరాల పనితీరు, ప్రమాదకర రసాయనాల నిల్వ విధానం, విద్యుత్ వ్యవస్థల స్థితిగతులు, భద్రతా పరికరాల ధ్రువపత్రాలు, కార్మికుల భద్రత తదితరాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటివరకు కొండపల్లి ఐడీఏలోని ఇన్‌కెమ్ ల్యాబ్స్, రాణి లైఫ్ సైన్సెస్, నిఫ్టీ ల్యాబ్స్, ఆర్చ్ ల్యాబ్స్ తదితర సంస్థల్లో తనిఖీలు నిర్వహించా మని, మాక్ డ్రిల్స్ కూడా చేస్తున్నట్లు పరిశ్రమల అధికారి మధు తెలియజేశారు.

# గ్రామ పంచాయితీ కార్యాలయం, శేరీవర్తర్లపల్లి
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.3/2026 తేది.18.03.2026

కృష్ణాజిల్లా, పెడన మండలం, శేరీవర్తర్లపల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.28.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీమతి బొల్లా విజయకుమారి
సర్పంచ్
శేరీవర్తర్లపల్లి గ్రామ పంచాయితీ

సం/- శ్రీ షణ్ముఖరావు
కార్యదర్శి
శేరీవర్తర్లపల్లి గ్రామ పంచాయితీ

# యడవల్లికి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం

-జర్నలిజంలో అభ్యుదయ రచనలు, సమాజాభ్యుదయమే లక్ష్యంగా కృషిచేస్తున్న శ్రీనివాసరావు








జర్నలిస్టుగా సుదీర్ఘకాలంగా పనిచేస్తూ తనదైన శైలిలో అభ్యుదయ రచనలు, సమాజాభ్యుదయమే లక్ష్యంగా కృషిచేస్తున్న యడవల్లి శ్రీనివాసరావు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం తో సత్కరించ నుంది.రాష్ట్ర సృజనాత్మకత, రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతికశాఖల ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం జరగనున్న ఉగాది వేడుకల్లో ఈ పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్‌కళ్యాణ్ చేతులమీదుగా యడవల్లి పురస్కారాన్ని అందుకోబోతున్నారు.

**విజయవాడ,మార్చి 18 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా,నూజివీడు మండల పరిధిలోని బత్తులవారిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ యడవల్లి శ్రీనివాసరావుకు అరుదైన గౌరవం దక్కింది.జర్నలిజంలో అభ్యుదయ రచనలు సాగిస్తూ, సమాజాభ్యుదయమే లక్ష్యంగా కృషిచేస్తున్నందుకు రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మకత శాఖ యడవల్లి శ్రీనివాసరావును ఉగాది పురస్కారానికి ఎంపిక చేసింది. ఎంఎ, బిఇడి చేసిన ఆయన గత 28 సంవత్సరాలుగా జర్నలిస్టుగా సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నారు.సామాజిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆయన రచనలు, ఆర్టికల్స్ ఉంటాయి. 1996లో జర్నలిస్టు వృత్తిలో కి ప్రవేశించిన యడవల్లి విజయవాడ,గుంటూరు, కాకినాడ తదితర ప్రాంతాల్లో పనిచేశారు.ఇప్పటి వరకు ఆయన కలం నుంచి 2000కు పైగా సామాజిక చైతన్య వ్యాసాలు వెలువడ్డాయి.15 అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను సమర్పించడంతో పాటు, పలు ప్రపంచ స్థాయి కవిసమ్మేళనాల్లో పాల్గని తెలుగు సాహితీ పరిమళాలను వెదజల్లారు.యువతకు కెరీర్ గైడెన్స్, కరెంట్ అఫైర్స్ వంటి అంశాలపై నిరంతరం పలు అంశాలపై ఆర్టికల్స్ రాస్తూ అవగాహన కల్పిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు.ప్రకృతి, పర్యావరణం, ప్రపంచీకరణ, సామాజిక సమస్యలే ఇతివృత్తంగా ఆయన రచనాంగ ప్రయాణం సాగుతోంది. సినీ రంగంపై ఉన్న మక్కువతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రాణిస్తూ, వెండితెరపై కూడా తన ప్రతిభను చాటుకుంటు న్నారు. టాలీవుడ్ సమస్యలపైనా, ఆంధ్రాలో తెలుగు పరిశ్రమ విస్తరణకు ఉన్న అవకాశాలపైన పలు ఆర్టికల్స్ రాశారు.నిరుపేద గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో పుట్టిన ఆయన చిన్ననాటి నుంచే కవితలు రాయటం ప్రారంభించారు.పాఠశాల, కళాశాలస్థాయిలోనే పలు కవితలు రాసి పత్రికలకు పంపగా కొన్ని అచ్చయ్యాయి. నాటి నుంచి నేటి వరకూ ఆయన రచనావ్యాసాంగంలో ముందుకు సాగుతున్నారు.దాదాపు రెండు దశాబ్దాలకాలం గా సాహితీరంగంలో ముందుకు సాగుతున్నారు. చాలా ఆర్టికల్స్ రాశారు. కవితలు రాస్తున్నారు. పలు పత్రికల్లో ఆయన రాసిన ఆర్టికల్స్, కవితలు అచ్చయ్యాయి. పలు సాహిత్యవేదికలపై సన్మానాలను అందుకున్నారు. పలు సంస్థల ద్వారా ప్రశంసా పత్రాలను స్వీకరించారు. ప్రకృతి, ప్రేమ, అనుబంధాలు, శ్రమ సౌందర్యం, సంఘం, సమాజం, కుటుంబం, తెలుగుభాష గొప్పదనం, నిరుద్యోగం, మహిళా సమస్యలు, ప్రపంచీకరణ తదితర అంశాలపై పలు కవితలు రాశారు.పలు జాతీయస్థాయి వేదికలపైన పరిశోధనా పత్రాల ను సమర్పించారు.అభ్యుదయ కవి, రచయితగా ఆయన వందలాది కవితలు రాశారు.పలు వేదికలపైన ఉత్తమ జర్నలిస్టుగానూ, కవిగానూ, రచయితగానూ సన్మానాలు అందుకున్నారు. స్వామి వివేకానంద జాతీయ పురస్కారం, మదర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిఫ్ అవార్డు, గురజాడ అప్పారావు జాతీయస్థాయి సాహిత్య పురస్కారం, పలు సంస్థలు ఉగాది కవితా పురస్కారాలను అందజేశాయి.తానాబుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కవితలు, సెమినార్లు, ప్రపంచస్థాయి కవి సమ్మేళనాల్లో స్థానం సంపాదించుకున్నారు. శ్రీనివాసరావు కి రాష్ట్ర స్థాయి పురస్కారం దక్కడం పట్ల సాహిత్య, కళా, సినీ రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## మల్లవోలు నూర్ మసీదు లో ఇఫ్తార్ విందు-పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాద్



**పెడన,మార్చి 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ముస్లింల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.గూడూరు మండలం మల్లవోలు నూర్ మసీదులో బుధవారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు కఠిన నియమాలతో ఉపవాస దీక్షలు చేపడతారని సమాజంలో పరస్పర సహకారం దాతృత్వం ఎంతో ముఖ్యమని ఖురాన్ బోధిస్తుందన్నారు. అలాంటి విలువలను ప్రతి ఒక్కరు ఆచరించాలని కోరారు. అనంతరం ఇఫ్తార్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు ముస్లిం మత పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోటవ నాయకులు మండల టిడిపి అధ్యక్షుడు గోపి నాగబాబు మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు పిఏసిఎస్ అధ్యక్షుడు ముద్దినేని వెంకటేశ్వరరావు( కొండ )మాజీ సర్పంచ్ కూనపరెడ్డి పెద్దిరాజులు ఎమ్ కె బేగ్ తదితరులు పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ తహసిల్దార్ శశి కుమార్....




**కృత్తివెన్ను,మార్చి 18 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం సంఘ ముడి జిల్లా పరిషత్ హైస్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కృత్తివెన్ను మండల డిప్యూటీ తాసిల్దార్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని, పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాల గురించి ఆయన క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు......

## అధిక దిగుబడులు సాధించండి

● కానూరు రైతన్న మీకోసం లో గోపు సత్యం పిలుపు



**పెడన,మార్చి 18 (వార్తాప్రభ) :** కానూరు పంచాయతీ జీ కానూరు గ్రామంలో బుధవారం జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతన్న మీ కోసం కార్యక్రమం డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమము నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్న దాత సుకీభవ నిధులు జమ కావడం తో ప్రతి రైతూ కుటుంబం సంతోషంగా ఉందని చెప్పారు అధిక దిగుబడి సాగు చేసి ఆదాయం పెంచుకోవాలని తెలియచేశారు రైతును రాజు గా చేసే దిశగా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఐదు అంశాలను గడప గడపకు ప్రచారం చేశారు ప్రతి ఎకరాకు నీరందించేందుకు ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించారు, బీజ అమృతం తయారీ విత్తన గుళికలు తయారీ గురించి చెప్పారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్ వీ ఆర్ ఓ సుబ్బయ్య దాస్ కోపరేటివ్ బ్యాంకు సెక్రటరీ అడపా శ్రీనివాసరావు గోపు వెంకటరమణ గణపబత్తుల చోడమనిరావు గణపబతుల తాతయ్య, దివి రంగబాబు పుప్పాల నాగేశ్వరావు చిటికీనేటి పాండురంగారావు మరుబోయిన వెంకటాచలం స్వర్ణ గ్రామ సిబ్బంది,అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# భవననిర్మాణ కార్మికుల బైక్ ర్యాలీ విజయవంతం




**కృత్తివెన్ను,మార్చి 18 (వార్తాప్రభ) :** బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలలో బుధవారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల బైక్ ర్యాలీ విజయవంతంగా జరిగింది గత ప్రభుత్వం హయాంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు 12 14 మెమో తెచ్చి కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందకుండా చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డుని యధాతధంగా సాగిస్తానని చెప్పి హామీ ఇచ్చి రెండు సంవత్సరాల గడిచిన తర్వాత మార్చి ఒకటో తారీఖున మార్పు చేర్పులతో సంక్షేమ బోర్డు విడుదల చేశారు గతంలో సంక్షేమ బోర్డులో 9 సంక్షేమ పథకాలు అందేవి ఇప్పుడు కూటమి ప్రభుత్వం రిలీజ్ చేసిన సంక్షేమ బోర్డులో నాలుగు పథకాలు మాత్రమే అమల్లోకి తెచ్చారు దీనికి సంబంధించి నిరసనగా భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పిలుపుమేరకు మార్చి 11 నుండి మార్చి 18 వరకు జరిగే బైక్ ర్యాలీలో భాగంగా బుధవారం నియోజకవర్గంలో నాలుగు మండలాలలో వివిధ గ్రామాలలో బైక్ ర్యాలీలు నిర్వహించారు జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్ మాట్లాడుతూ కార్మికులకు వన్ పర్సంటేజ్ సెస్ ద్వారా వచ్చే నిధులు కార్మికులకు సంక్షేమ పథకాల రూపంలో అమలుపరచకుండా ఏడు సంవత్సరాలు కాలయాపన చేసి మార్చి ఒకటో తారీఖున పాక్షికంగా నాలుగు పథకాలతో సంక్షేమ బోర్డు విడుదల చేయడం తగదని గతంలో మాదిరిగా యధాతథంగా ఉండేటట్లుగా సంక్షేమ బోర్డు అమలు చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది దగ్గర నుండి సంక్షేమ బోర్డు జీవో విడుదల చేయాలని ఏప్రిల్ ఆరో తారీకు మచిలీపట్నం కలెక్టరేట్ వద్ద జరిగే బహిరంగ నిరసనకు కార్మికులందరూ తరలి రావాలని ఆయన కోరారు సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి పనికిరాదని ఇప్పటివరకు విడుదల చేయవలసిన క్లైమ్ లకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా నాయకులు రేపాని కొండ, కొమ్మలపాటి రవి, బొమ్మిశెట్టి శీను, టి. ఏడుకొండలు, నాగేశ్వరరావు. సాజిద్, నానాజీ నరసింహమూర్తి తాతాజీ కృష్ణయ్య తదితరులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

# చేనేతకు చేయూతే లక్ష్యం..

● కళాత్మక చేనేత వస్త్రాలకు వేదికగా గాంధీ బునకర్ మేళా ● ఈ నెల 31వ తేదీ వరకు 14 రోజుల పాటు నిర్వహణ ● ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ చేనేత కళాకారులను ప్రోత్సహించాలి ● పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా








**విజయవాడ,మార్చి 18 (వార్తాప్రభ) :** చేనేతకు చేయూతే లక్ష్యంగా, చేనేత కార్మికులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి, ప్రోత్సహించేందుకు వీలుగా దేశంలోని ప్రముఖ చేనేత ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి గాంధీ బునకర్ మేళా (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన)ను నిర్వహిస్తున్నట్లు పరిశ్రమలు, వాణిజ్య శాఖ (చేనేత, జౌళి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (చేనేత, జౌళి) ఆర్‌పీ సిసోడియా అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత గాంధీ బునకర్ మేళాను ఆర్‌పీ సిసోడియా.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, అధికారులతో కలిసి విజయవాడలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదికలో బుధవారం ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా తదితర రాష్ట్రాల చేనేత సంఘాలు, చేనేత సంస్థల ద్వారా ఏర్పాటుచేసిన 115 స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌పీ సిసోడియా మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి 112 చేనేత సంఘాలు, చేనేత సంస్థల స్టాళ్లు మేళాలో ఉన్నాయని.. రాష్ట్రం నుంచి 47 చేనేత సంఘాలు పాల్గొన్నాయని వివరించారు. గతేడాది ఈ మేళాలో రూ. 3 కోట్ల విలువైన అమ్మకాలు జరిగాయని.. ఈసారి ఇది మరింత పెరిగే అవకాశముందన్నారు. ఎన్‌టీఆర్, కృష్ణా జిల్లాలతో పాటు పొరుగుజిల్లాల వస్త్ర ప్రేమికులు కూడా చేనేత వస్త్రాల విలువ, విశిష్టతను గుర్తించి ఈ మేళాను సద్వినియోగం చేసుకొని చేనేత కళను, చేనేత కార్మికులను ప్రోత్సహించాలని సిసోడియా కోరారు.

**వినూత్న డిజైన్లతో వస్త్ర మేళా: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..** వినూత్న డిజైన్లతో అద్భుతమైన చేనేత వస్త్రాలకు గాంధీ బునకర్ మేళా వేదికగా నిలుస్తోందని, ప్రతిఒక్కరూ ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఉగాది, వేసవి నేపథ్యంలో జరుగుతున్న ఈ మేళాలో అపూర్వమైన వస్త్రాలు కొలువుదీరాయని.. ఎన్‌టీఆర్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల ప్రజలు మేళాను సందర్శించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతను, హస్తకళలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తోందన్నారు. వన్ డిస్ట్రిక్ట్ - వన్ ప్రొడక్ట్ కింద ఉన్న కొండపల్లి బొమ్మలను వినూత్న డిజైన్లతో కళాప్రియులను అలరించేలా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎ.మురళీకృష్ణ, జాయింట్ డైరెక్టర్ జి.రాజారావు, ఆప్కో జీఎం కె.కన్నబాబు, విజయవాడ వీవర్స్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్‌సాహు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది కానుకగా దివ్యాంగులకు ఉచిత ప్రయాణం





**కంకిపాడు / పెనమలూరు,మార్చి 18 (వార్తాప్రభ) :** దివ్యాంగులకు ఉగాది కానుకగా రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణాన్ని కూటమి ప్రభుత్వం అందజేసిందని శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం, తాడిగడపమున్సిపాలిటీ, పోరంకి సెంటర్ నుంచి కంకిపాడు బస్టాండ్ వరకు స్వయంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ బస్సు నడిపి దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్రమంతా తిరిగి ఉచిత పథకం దివ్యాంగ శక్తి ప్రవేశపెట్టి కూటమి ప్రభుత్వం దివ్యాంగులపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేశారన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఏ విధంగా బస్సులో ప్రయాణం చేస్తున్నారో, దివ్యాంగులు కూడా రాష్ట్ర అంతట బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని తెలిపారు. దివ్యాంగులు అని తెలియపరిచే సదరన్ సర్టిఫికెట్ను ద్వారా ఉచిత బస్సు పాసు పొందవచ్చు అన్నారు. దివ్యాంగులకు సహాయం వచ్చేవారికి 50% రాయితీ ప్రయాణం చేసి వారికి ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, బిజెపికి దివ్యాంగుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూ దివ్యాంగులకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అండగా ఉంటారని మరోసారి రుజువు చేశారన్నారు. 2014లో 500 ఉన్న పెన్షన్ ఈరోజు 6000 రూపాయలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి దక్కుతుందన్నారు.అనంతరం పార్టీ కార్యాలయంలో దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఓటమి నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వడ్డీ పై రాయితీని సద్వినియోగ పరుచుకోవాలి



**తాడిగడప మున్సిపాలిటీ / పోరంకి,మార్చి 18 (వార్తాప్రభ) :** ఆస్తి పన్ను వడ్డీ పై 50% రాయితీని ప్రజలు సద్వినియోగ పరుచుకోవలని కమిషనర్ నజీర్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం, తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆస్తి పన్ను,ఖాళీ స్థలాల బకాయిలపై కట్టే వడ్డీలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందన్నారు. 2026 మార్చి 31 తేదీలోపు బకాయి మొత్తం ఒక్కసారిగా చెల్లించి వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. పన్నులు చెల్లించేవారు ఆన్లైన్, పోరంకి మున్సిపల్ కార్యాలయం, తాడిగడప, కానూరు, యనమలకుదురు సచివాలయాలలో కట్టవచ్చు అన్నారు. సెలవు దినాలలో కూడా పన్నులు కట్టించుకుంటారని తెలిపారు. పన్నులు సకాలంలో చెల్లించి తాడిగడప మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# జ్ఞానపథం!!



జ్ఞానమనేది ఒక వెలుగు కిరణం,
చీకటిని తరిమేసే దివ్య ఆభరణం.
అజ్ఞానపు పొరలను విడనాడి చూడు,
నిజమైన మనిషిగా నీవు అడుగులేయుడు!!
జ్ఞానోదయం పొందు ఓ నేస్తమా,
వివేకమే నీకు అసలైన బలమా.
తెలివిడి పెంచుకో ప్రతి ఒక్క అడుగున,
కొత్త లోకాన్ని చూడు నీ అంతరంగన!!
జ్ఞానంతో మాట్లాడు మృదువైన వాక్కుతో,
నిజాన్ని పలకాలి నిండు మనసుతో.
నీ మాటలు ఇతరులకు స్ఫూర్తినివ్వాలి,
లోకంలో శాంతిని అవి నింపాలి!!
జ్ఞాన శీలిగా నడుచుకో నీ జీవితాన,
ధర్మాన్ని వీడకు ఏ అడ్డంకి ఎదురైనా.
శీలమే మనిషికి అసలైన సంపద,
అది ఉంటే తీరును నీ ప్రతి ఆపద!!
నేర్చుకో ప్రతి అనుభవం నుండి ఒక పాఠం,
అదే నీ ప్రగతికి అసలైన బాట.
జ్ఞానమనే సుగంధాన్ని నలుదిశలా పంచు,
మానవత్వాన్ని నీ గుండెల్లో కొలువుంచు!!

**గడ్డం సంతోష్ రాజ్**

**గోదావరిఖని**

## అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెండి

**-అధికారులను కోరిన మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,మార్చి 18 (వార్తాప్రభ):** చందానగర్ డివిజన్‌లో శంకర్ నగర్ రోడ్ నెం.9లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పరిశీలించారు.పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, క్యూరింగ్ సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు,కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరిస్తా

**మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,మార్చి 18 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి డివిజన్ సందయ్య నగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానికులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో డివిజన్‌లో సీసీ రోడ్లు, త్రాగునీరు,వీధి లైట్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే సైయింట్ ఫౌండేషన్ ద్వారా మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమ్మ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన విషారదన్ పై చర్యలు తీసుకోండి.

**-తెలంగాణ కమ్మ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దినేష్ చౌదరి పిర్యాదు**



**శేరిలింగంపల్లి,మార్చి 18 (వార్తాప్రభ):** కమ్మ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన విశారదన్‌పై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ కమ్మ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దినేష్ చౌదరి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఒక వ్యక్తి చర్యలను మొత్తం కులానికి ఆపాదించడం సరైంది కాదని పేర్కొన్నారు.వెలుగుమట్లలో జరిగిన ఇళ్ల కూల్చివేతల విషయంలో బాధ్యులపై నేరుగా విమర్శలు చేయాల్సిందిపోయి, కులాన్ని లక్ష్యంగా చేసుకోవడం తప్పని అన్నారు.కష్టకాలంలో బాధిత కుటుంబాలకు సహాయం చేసిన వారిని గుర్తు చేస్తూ,సమాజంలో విభేదాలు సృష్టించే వ్యాఖ్యలను ఖండించారు.చట్టంపై విశ్వాసంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున నాయుడు,పృథ్వీ,మొవ్వ కిషోర్,సురేష్,ఉన్నం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాంలో ఆధ్యాత్మిక సందడి!!

- చండీ హోమంలో పాల్గొన్న మనాలి
- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన భక్తులు





**పెద్దపల్లి/ రామగుండం: మార్చి 18 (వార్తాప్రభ ప్రతినిధి)** అంతర్గాంలోని నూకాంబిక పోచమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతరలో ఎమ్మెల్యే సతీమణి మనాలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందాలని ఆమె ఈ సందర్భంగా కోరుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతో సాగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొనగా, ఆలయ కమిటీ వారు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై సంధ్యక్క ఫైర్!!

- ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- స్కూటీలు లేవు.. తులం బంగారం జాడ లేదు
- గద్దెనెక్కిన తర్వాత గాలికి వదిలేసిన హామీలు
- హామీలు నెరవేర్చకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం
- బిజెపి నేత కందుల సంధ్యారాణి ధ్వజం



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 18 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మెడలు వంచే కార్యాచరణకు శ్రీకారం చుట్టామని బిజెపి నేత కందుల సంధ్యారాణి ధ్వజం ఎత్తారు. ఈ మేరకు బుధవారం రామగుండం మండల తహశీల్దారుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంధ్యక్క మాట్లాడుతూ..... అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను విస్మరించిందని, ఏ ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లలో జాప్యం చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, పేదలకు గృహ నిర్మాణం, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు రైతుబంధు వంటి పథకాలు నేటికీ కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారం, మహిళలకు గృహలక్ష్మి, విద్యార్థినులకు స్కూటీల పంపిణీ వంటి హామీలను గద్దెనెక్కిన తర్వాత ప్రభుత్వం గాలికొదిలేసిందని, దీనివల్ల ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, సుల్వ లక్ష్మీనరసయ్య, కోడూరి రమేష్, మాదరబోయిన రాకేష్, రామగిరి నరేష్, పాకాల నరసింహారెడ్డి, ఎల్తూరి సరిత, ఎల్తూరి రాజయ్య, అంకరి భరత్, ఆకునూరి రమేష్, కొమురవెల్లి విశ్వనాథ్, ఇరుగురాళ్ళ శివ, ఆలకుంట మహేష్, గోగుల రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు సువర్ణావకాశం!!

- ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ
- డీజీసీఏ, టాలీ కోర్సులలో దరఖాస్తుల ఆహ్వానం
- ఎన్‌టీపీసీ సిఎస్ఆర్-సిడి ప్రత్యేక చొరవ




**పెద్దపల్లి/ ఎన్‌టీపీసీ: మార్చి 18 (వార్తాప్రభ ప్రతినిధి)** కంప్యూటర్ నైపుణ్యాల ద్వారా ఉపాధి పొందాలనుకునే యువతీ యువకులకు ఎన్‌టీపీసీ సిఎస్ఆర్–సిడి విభాగం ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తున్నట్లుగా కంపెనీ ప్రతినిధులు ప్రకటన చేశారు. ప్రస్తుత కాలంలో డిజిటల్ నాలెడ్జ్ అవసరాన్ని గుర్తించిన సంస్థ, అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా డీజీసీఏ, టాలీ విత్ జీఎస్టీ కోర్సులలో ఉచిత శిక్షణను నిర్వహించ తలపెట్టింది. నిరుద్యోగ యువత ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవడం ద్వారా అకౌంటింగ్, కంప్యూటర్ అప్లికేషన్లలో పట్టు సాధించి తమ ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చు. శిక్షణ పొందగోరు ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి మార్చి 30, 2026 వరకు గడువు సమయం ఉన్నట్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం, మరిన్ని వివరాల కొరకు చిలుముల శంకర్ (9794180335), గోపు కార్తిక్ (8106044670) అనే ప్రతినిధులను సంప్రదించవలసిందిగా కంపెనీ ప్రకటనలు వివరాలను వెల్లడించారు. నాణ్యమైన శిక్షణతో పాటు భవిష్యత్తులో స్థిరపడటానికి ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అని అర్హులైన అభ్యర్థులు ఆలస్యం చేయకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకుని ఈ సువర్ణావకాశాన్ని వినియోగించుకోవాలి అని కోరారు. ఎన్‌టీపీసీ సామాజిక బాధ్యతలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానిక యువతకు ఎంతో ప్రయోజనకరంగా ఉండనుంది. అభ్యర్థులు పైన పేర్కొన్న ఫోన్ నంబర్లకు కాల్ చేసి తరగతుల సమయం, వేదిక వివరాలను అడిగి తెలుసుకోవచ్చు.

# నవ వసంతం.. నూతనోత్సాహం!!

- డిగ్రీ కళాశాలలో షడ్రుచుల విందు
- తెలుగుదనం ఉట్టిపడేలా ఉగాది ఉత్సవాలు
- తెలుగు విభాగం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పంచాంగ శ్రవణం
- ముగ్గుల పోటీలు.. క్విజ్ హంగామా
- వస్త్రాలంకరణలో వెలిగిపోయిన లెక్చరర్లు
- అహంకారాన్ని జయిద్దాం.. సత్సంకల్పంతో ముందుకు సాగుదాం
- పిలుపునిచ్చిన సార్లు, మేడంలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 18 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం "శ్రీ పరాభవ నామ సంవత్సర" ముందస్తు వేడుకలతో పండుగ శోభను సంతరించుకుంది. తెలుగు విభాగం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ వేడుకలకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా అధ్యక్షత వహించి, విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ.. ఈ పరాభవ నామ సంవత్సరంలో అహంకారాన్ని జయించి, సత్సంకల్పాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల అధ్యాపక బృందం సాంప్రదాయ వస్త్రధారణలో మెరిసిపోతూ తెలుగు సంస్కృతికి అద్దం పట్టగా, విద్యార్థుల కేరింతల మధ్య నిర్వహించిన ముగ్గుల పోటీలు, క్విజ్ పోటీలు సృజనాత్మకతకు వేదికయ్యాయి. పండుగకు ముందే విద్యార్థులు, అధ్యాపకులు కలిసి షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని ఆస్వాదించగా, తెలుగు విభాగం వారు శాస్త్రోక్తంగా నిర్వహించిన పంచాంగ శ్రవణం రాబోయే కాలంపై నూతన ఆశలను చిగురింపజేసింది. ఈ కార్యక్రమంలో డా. సుబ్బారావు, డా.సతీష్, సమతతో పాటు అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని, తెలుగు సంప్రదాయాలను భావితరాలకు చాటిచెప్పేలా ఈ ఉత్సవాన్ని ఒక మధుర జ్ఞాపకంగా మార్చారు.

## సందర్శకులను ఆకర్షిస్తున్న "గాంధీ శిల్ప బజార్ హస్తకళా మేళ".

**ఉగాది సందర్భంగా మార్చి 19న పంచాంగ శ్రవణం, సాంస్కృతిక కార్యక్రమాలు**





**శేరిలింగంపల్లి,మార్చి 18 (వార్తాప్రభ) :** మాదాపూర్ శిల్పారామంలో జరుగుతున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళా మేళ సందర్శకులను ఆకర్షిస్తోంది. గోండ్, మధుబని చిత్రాలు, కలంకారీ,మంగళగిరి చీరలు, బాతిక్ డ్రెస్సులు, క్రిస్టల్స్, ఎంబ్రాయిడరీ ఉత్పత్తులు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో నటరాజ నృత్యాలయ గురువు జ్యోతి రెడ్డి శిష్యబృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంది. పలుకే బంగారమాయె,గణపతి తాళం, తరంగం,అన్నమాచార్య కీర్తనలు తదితర అంశాలను ప్రదర్శించారు.ఉగాది పండుగ సందర్భంగా రేపు పంచాంగ పఠనం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## వైభవంగా మధున పోచమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు!!

- భక్తిప్రపత్తుల మధ్య గణపతి హోమం
- లోక కల్యాణార్థం శాస్త్రోక్తంగా హోమ గుండంలో పూర్ణాహుతి
- వేద మంత్రోచ్చారణలతో పునీతమైన మార్కండేయ కాలనీ
- తరలివచ్చిన భక్తులు.. అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 18 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం 49వ డివిజన్ మార్కండేయ కాలనీలోని మదన పోచమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. గత వారం జరిగిన బోనాల పండుగ కొనసాగింపుగా, ఈ రోజు ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయాన్నే 'గణపతి హోమం' శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం, భక్తులందరికీ విఘ్నాలు తొలగి శుభం కలగాలని కోరుతూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. హోమ గుండం నుండి వెలువడిన పవిత్ర ధూపంతో ఆలయ పరిసరాలు పునీతమయ్యాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని, చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేసుకున్నారు. మేయర్ మహంకాళి స్వామి, స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్ రావు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేక అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. గత వారం బోనాల పండుగను, నేడు వార్షికోత్సవ గణపతి హోమాన్ని విజయవంతం చేసిన భక్తులకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. అమ్మవారి కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా

**64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె**



**శేరిలింగంపల్లి,మార్చి 18 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.35,29,000 ఆర్థిక సహాయ చెక్కులను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా అందుతున్నదని తెలిపారు.ఆసుపత్రి ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిధి అండగా నిలుస్తోందని చెప్పారు.ఇప్పటివరకు వందలాది కుటుంబాలకు సహాయం అందిందని,భవిష్యత్తులో సహాయం పెంచాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు తెలిపారు.బాధిత కుటుంబాలు గాంధీకి కృతజ్ఞతలు తెలియజేశాయి.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిజెపి శ్రేణుల నిరసన





**శేరిలింగంపల్లి,మార్చి 18 (వార్తాప్రభ):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా హాఫీజ్‌పేట్ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మండల ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి,పింఛన్లు,గృహ నిర్మాణ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ధ్రువీకరణ పత్రాల జారీ ఆలస్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో మరింత ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.